శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, దేవస్థానం కమిటీ చెయిర్మెన్ బొంబాయి వెళ్ళినప్పుడు అక్కడి Multi-Purpose High School వారు ధనసహాయం కోరగా సహాయం చేస్తామని చెప్పారు. ఆవిషయం ఎంతవరకు వచ్చింది ?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి : అధ్యక్షా తిరుపతి దేవస్థానానికి వచ్చేటటువంటి incomeను మన state అవసరాలకు వినియోగించిన తరువాత మిగిలిన రాష్ట్రా అవసరాలు చూడవచ్చని అభిప్రాయం కలిగింది. నేను మొన్న statements కూడా ఆవిధంగానే యిచ్చాను. అందుచేత Bombay కు సహాయంచేసే విషయం నేను ఒప్పుకోలేదు. ఒప్పుకోను అని కూడా చెప్పుతున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : అధ్యక్షా చెప్పిన సమాధానము ఎవైక భాగానే కనిపిస్తున్నది. కాని అన్ని రాష్ట్రాలనుంచి యీ దేవాలయానికి యాత్ర వస్తుంటారు. అందుచేత సూత్రపాయంగాచెప్పేకంటె చేతనైనసహాయం చేస్తామనిచెప్పితే బాగుంటుందని నా అభిప్రాయము. రెండవది Delhi Education College కు యిచ్చిన సహాయం (8 లక్షలు) అని చెప్పారు. అది capital expenditure అనుకుంటాను. Recurring కాదనుకుంటాను.

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి : అధ్యక్షా, గత సంవత్సరం 8 లక్షల ఇచ్చాము.

Sri Tenneti Viswanatham : That means every year ?

Smt. T. Sadalakshmi : Yes Sir.

INCOME UNDER LEVY OF TOLLS ON GHAT ROAD LEADING TO TIRUMALAI

1140—

*2549 Q.—*Sri P. Rajagopal Naidu (Put by Sri Ramachandra Rao Deshpande)*: Will the hon. Minister for Religious and Charitable Endowments be pleascd to state:

the income derived by the Tirumalai-Tirupati Devasthanams under levy of tolls on Ghat Road leading to Tirumalai during 1961—62.

Smt T. N. Sadalakshmi: Rs. 26,002–87 np. Sir, (Rupees twenty six thousand two and naya paise eighty seven only.)

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అధ్యక్షా, ఈ తిరుపతి ఘాట్‌లో అప్పుడప్పుడు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఆ విధంగా జరుగకుండా వుండేందుకు యీ డబ్బు ఎంతవరకు సద్వినియోగం చేస్తున్నారు?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి: దుర్వినియోగం అంటూ యీ విషయంలో ఏమీ లేదు. ప్రతి మాసంయొక్క లిస్టు నా దగ్గర ఉంది. తమరు అనుమతిస్తే చదువుతాను అధ్యక్షా.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: Accidents జరుగుతున్నాయి. అది జరుగకుండా ఉండేందుకు డబ్బు ఎంతవరకు సద్వినియోగం చేస్తున్నారు అని అడిగాను.

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి: సాధ్యమైనంత వరకు వేయు care తీసుకుంటున్నాము.

శ్రీ టి. కె. ఆర్. శర్మ: అధ్యక్షా, యీ తిరుమల కొండకు పోవడానికి యిప్పుడు వుండేటటువంటి ghat road కాంట్రక్టు యింకొక రోడ్డు వేయడానికి proposals వుండెను. ఆ విషయం యింతవరకు ఎందుకు examine చేయలేదు. ఇప్పుడైనా చేయడానికి పూనుకుంటారా?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి: అధ్యక్షా, యీ క్లిష్ట పరిస్థితులలో క్రొత్తగా construction ఏమీ తీసుకోకూడదని అనుకున్నాము, అందుచేత ఆ proposalను pendingలో పెట్టాం.

శ్రీ తెన్నేటి విశ్వనాధం : గవర్న మెంటుకు క్లిష్ట పరిస్థితి అంటే బాగున్నదిగాని దేవస్థానానికి ఏమి వచ్చింది. దేవస్థానానికి రాబడి హెచ్చుగా వస్తోందికదా?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి :ఈ క్లిష్ట పరిస్థితులలో దేవస్థానాలు అధికభారం వహించి ప్రభుత్వానికి సహాయం చేస్తోంది. యీ విషయం సభ్యులందరికి తెలుసును. నేను పదేపదే మనవి చేయవలసిన అవసరం లేదనుకుంటాను.

COMMON GOOD FUND UNDER ENDOWMENTS ACT

1141—

* 2591 Q—*Sri P. Rajagopal Naidu (Put by Sri Ramachandra Rao Deshpande)* :— Will the hon. Minister for Religious and Charitable Endowments be pleased to state :

the amount available in Common Good Fund under Religious Endowments Act as not 1st July 1962 ?

Smt. T. N. Sadalakshmi :—Rupees One Lakh Thirteen thousand and five hundred and sixty five and Naiye Paise three, Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, ఆ డబ్బునుంచి ఏ దేవాలయానికి ఎంత డబ్బు యిచ్చారు.

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి : ఒక దేవాలయం అనికాదు, అధ్యక్షా—వాటి తరపున నిర్వహింపబడు కొన్ని institutesకు సహాయం చేస్తున్నాము. అలాగే కొన్ని Destitute Homesకు సహాయం చేస్తున్నాము. వివరాలకు మాత్రం నా దగ్గర ప్రస్తుతం information లేదు.

MANGAPURAM TEMPLE

1142—

* 2592 Q—*Sri P. Rajagopal Naidu (Put by Sri Ramachandra Rao Deshpande)* :—Will the hon. Minister for Religious and Charitable Endowment be pleased to state :

(a) whether Mangapuram Temple has been atthched to Tirumalai-Tirupati Devasthanams; and

(b) if so, whether daily pooja is made in that temple?

Smt. T. N. Sadalakshmi :—(a) No, Sir.

(b) Does not arise.

SILK COTTON FROM NALLAMALAIS

1135—

* 859 Q—*Sri E. Ayyapu Reedy (Put by Sri T. K. R. Sarma)* :—Will the hon. Minister for Industries be pleased to state:

(a) the efforts made to collect Silk Cotton (booruga doodi) from the Nnllamalais; and

(b) whether the Kuppam Quilt Industry is importing silk cotton from other States ?

[The Minister for Finance and Co-operation deputised the Minister for Industries and answerd the question]

Sri K. Bramhananda Reddy: (a) The Forest Department report that at present only a few trees are scattered over the forest in the Nallamalais and no regular silk cotton (Booruga doodi) plantations have been made. As it is not sconmical to collect the small quantities of silk cotton available, due to high cost of collection, no commercial collection is being made.

(b) Yes, mainly from Kerala.

శ్రీ టి. కె. ఆర్. శర్మ : అధ్యక్షా. బూరుగుదూది విషయంలో ప్రభుత్వం చాన్ని సేకరించడం అంత economicalగా వుండదు అని మంత్రిగారు తలవిచ్చారు. చిల్లర వస్తువులు వేలంపెట్టడం సహజమే కదా? ఆ విధంగా ఈ బూరుగుదూది నుంచి ఏమైనా లాభం వస్తోందా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అది చాలా negligible. అంటే 1959-60లో 37½ పొస్లు 15-25 nP. 1961-62 లో 139 పొస్లు 61రూ.లు; 1061-62 లో ఏమీలేదండి.

SCHOOLS UNDER THE MATAGEMENT OF ZILLA PARISHADS IN TELANANA AREA

1129—

* 754 (2704) Q—*Sri K. Sreeramamurthy (Kowithi)* :— Will the hon. Minister for Education be pleased to state :

(a) whether it is a fact that the High Schools and Elementary Schools located in the Municipalities on the Telangana side of our State are under the management and control of the Zilla Parishads concerned ; and

(b) if so, will the Government consider to extend the same system to Andhra region also?

A.—(a) No Sir, The Municipalities in the Telangana Region are not maintaining any schools either before or after the formation of Zilla Parishads. Government schools in Town Municipalities were transferred to Zilla Parishads. Government schools located in the City Municipalities still remain under the control and management of Government. Besides Government schools there are aided schools in these areas which are under private management.

(b) Does not arise.

BUSINESS OF THE HOUSE

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Public Debt గురించి ఒక విషయం అడుగుతాను. శాసనసభకు ఉన్నటువంటి అధికారం—దీనిమీద legislation చేయుటకు consitution మాకు అధికారం యిచ్చింది. Accountant General ప్రతి సంవత్సరం కూడా ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నారు. కాని, ఖాతరు చేయడంలేదు.

అట్లాంటప్పుడు మా హక్కులను రక్షించవలసినవారు మీరు తప్ప ఎవరూ కాదు. Constitution లో provision కూడా వుంది. దానిని చూపించమంటే చూపిస్తాను. Public Debt ను గురించి శాసనం చేస్తారా ? చేయకపోయినా పరవాలేదు అంటారా ?

Mr. Speaker : You will please discuss that question with me in the Chamber and we will leisurely go through and see what can be done. We will get it examined

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : శాసనం తీసుకురావడానికి constitution లో provision వుంది. దాన్ని మేము ఎవరూ note చెయ్యడం లేదు. Accountant General ప్రతిసడవా Finance Accounts వచ్చినప్పుడు Constitution Provision ను ప్రక్కకు నెట్టివేస్తోంది.

Mr. Speaker : We will get it examined.

POINT OF INFORMATION

re: Report of the Gulhathi Commission

శ్రీ వి. విశ్వేశ్వరరావు : ఆంధ్రప్రభలో ఒక వార్త పడింది– నిన్నటిరోజున మన irrigation శాఖ మంత్రి సుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ కృష్ణా, గోదావరి రివర్సు పైన బోర్డు అంగీకరించలేదని చెప్పారు. కాని గుల్హాతీ మద్రాసులో మాట్లాడుతూ అంతర్రాష్ట్రీయ నదులకు River Boards ఏర్పాటుచేయడం అనివార్యమని ఆయా రాష్ట్రీ ప్రభుత్వాల యిష్టాయిష్టాలతో నిమిత్తంలేదని special officer గా నియమితులైన శ్రీ N. D. Gulhathi నేడు యిక్కడ ప్రకటించారు అని పడింది. ఒక ప్రక్క రాష్ట్రీప్రభుత్వం అంగీకరించలేదని చెప్పారు. కాని ఆయా రాష్ట్రాలతో సంబంధం లేకుండా పెట్టబోతున్నామని వారు తెలిపారు, ఇది ప్రభుత్వానికి తెలుసునా ? ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? అసలు యిట్లా రాష్ట్రీప్రభుత్వాలతో సంప్రదించకుండా కేంద్రం ఎలా బోర్డులు నిర్మించడానికి పూనుకున్నది. దీనిపైన ఒక ప్రకటన చేయవలసిన అవసరం వుంది. కృష్ణా, గోదావరి నదీజలాల విషయంలో ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది, మైసూరు ప్రభుత్వం స్పష్టంగా- నాగార్జునసాగర్ ప్రారంభిస్తే కృష్ణా upper నదులపై ప్రాజెక్టులు కట్టుకుంటామని బెదరిస్తున్నారు. ఇటువంటి ప్రకటన వచ్చినప్పుడు ప్రభుత్వం పై విషయాలను దృష్టిలో వుంచుకొని వీరి పైఖరి ఏమిటో చెప్పాలని కోరుతున్నాను.

*శ్రీ తెన్నేటి విశ్వనాథం : River Boards విషయంలో చెన్నపట్టణంవారు మరొక ప్రకటన చేసినట్లుకూడా పడింది. కావేరికి River Boards అక్కర

లేదు. కాని ఆంధ్రకు River Board ఏర్పాటుచేస్తే అంతులో మాకుకూడా స్థానం యివ్వాలని అన్నారు. కావేరికి River Board ఏర్పాటుచేయడం సంగతి గుల్హాతీ గారు ఆలోచిస్తున్నారా? ఇందులో ఒక లాపాయింటుకూడా వారు చెప్పారు. State కు ప్రవక్తి లేకుండానే చేస్తాము అన్నారు. ఇదికూడా గవర్నమెంటు దృష్టిలో వుంచుకొని ఎటువంటి యిబ్బంది లేకుండా తమ విద్యుక్తధర్మాన్ని అంటే మాకు River Boards అక్కరలేదు అని చెప్పే విషయాన్ని విరమింపచేసుకునేట్లుగా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ముఖ్యమంత్రిగారు వారి ఉపన్యాసంలో ప్రభుత్వవిధానం ఏమిటో కొంతవరకూ విశదంగా చెప్పారు. కాని దానిపైన మైసూరు అసెంబ్లీలో కొన్ని వ్యాఖ్యానాలు వచ్చాయి. రోజూ పేపర్లో ఒక Statement వస్తూనే వుంటుంది. 11, 12 తేదీల్లో dicussion జరుగనే ఉన్నది. ప్రతి statement ను జాగ్రత్తగా చదివి మీ అభిప్రాయాన్ని Irrigation మంత్రిగారికి చెబితే ఆ విషయమై చర్య తీసుకుంటారు. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేస్తే బాగుంటుందని అనుకుంటాను.

*శ్రీ తెన్నేటి విశ్వనాథం : ఇప్పుడు మేము చర్య ఏమీ కోరడంలేదు.

Mr. Speaker : Instead of raising this subject everyday, you can raise all these points. On the 11th and 12th when we discuss the Demand on Irrigation.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : ఆ రోజు డిమాండ్లు వస్తే తప్పకుండా అడుగుతాము. ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వాల ప్రమేయంలేకుండా మేము చేసి చూపడానికి అవకాశం ఉందని legal position తీసుకుంటున్నారు, దీనిపైకూడా స్పష్టమైన అవగాహన లేకపోయినట్లయితే ఎవరికివారు ప్రకటనలు చేస్తూ వుంటారు.

మిస్టర్ స్పీకర్ : ఆ విషయాన్ని గురించి రేపు ప్రస్తావన చేయవచ్చు. ప్రభుత్వ దృష్టికి తీసుకురండి.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : దీనిపై అంటే legal aspect పై ప్రభుత్వం ఒక ప్రకటన చేయవలసి వుంటుంది. మంచేమిటో చెడేమిటో అన్ని గవర్నమెంటు తెలియజేయాలి.

Mr. Speaker : They will certainly get it exmined.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఈ విషయం గులాబీ విషయం ఎంతమాత్రం కాదు. Central Government Final decision తీసుకున్నప్పుడు ఆ రిపోర్టు అందరికి అందజేయాలని చెప్పారు. అఫీజ్ మహమ్మద్ ఇబ్రహీమ్‌గారు ఒక ప్రకటన చేసినట్లు తెలుస్తున్నది. దీన్నిబట్టి ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే రిపోర్టు publish చేయాలని కోరుతున్నాము. గవర్నమెంటు publish చేసేలోగా అసెంబ్లి మెంబర్లకు అందించే ఏర్పాటు చేయాలి. లేకపోతే Assembly members కు ఏమీ తెలియని స్థితిలో ఉండిపోతారు. అందుకు Reaction ముందుగా చెప్పడానికి వీలుండదు. Simultaneous గా అసెంబ్లి మెంబర్లకు అందేలాగున ప్రభుత్వం చేయాలని కోరుతున్నాను.

Mr. Speaker: Now, the House will take up discussion on the Demand for Planning and Developmet.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR, 1963-64.

Voting of Demands for Grants

Demand No. XXV	*Community Development Projects, National Extension Service and Local Development Works*	*— Rs. 5,96,54,000*
Demand No. XXVII	*Other Miscellaneous Social and Developmental Organisations*	*— Rs. 38,96,400*

శ్రీ ఇ. బలరామిరెడ్డి (గిద్దలూరు) : అధ్యక్షా, గౌరవనీయులైన ప్రణాళికా శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఈ ప్రణాళికా పద్దుమీద కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. ఆంధ్రప్రదేశ్‌లో వికేంద్రీకరణ పద్ధతి చాలా అభ్యుదయకర పంథాలో విప్లవాత్మకమైన మార్పులు ప్రవేశపెట్టినందుకు సంతోషించాలి. కాని ప్రజాస్వామిక set-up లో కొన్ని అవకతవకలు జరుగకుండా ఉండే విషయంలో అంతగా శ్రద్ధ వహించినట్లులేదు. ఈ విషయం సభ్యులకు తెలియనిది కాదు. ముఖ్యంగా విద్యావిధానం విషయంలో హక్కు సమితులకు, పరిషత్తులకు అప్పగించారు. ఈ సమితులు ఉపాధ్యాయుల యెడ ఎటువంటి నిరాదరణ చూపుతున్నది, ఉపాధ్యాయులు ఎంత యిబ్బంది పడుతున్నది మంత్రిగారి దృష్టికి తీసుకవస్తున్నాను.

సమితిల్లో ఉపాధ్యాయులకు సక్రమంగా, సరిగా వేతనాలు యివ్వడంలేదని ప్రశ్నల పందర్భంలోకూడా వచ్చాయి. ముఖ్యంగా వారిని మార్చుచేయడంలో ఓక కనీప time

లేకుండా సమితి అధ్యక్షులు వారియెడల నిరాదరణభావంతో ఎప్పటికప్పుడు మార్పులు చేయడం చాలా అన్యాయమైన విషయం. వారికి చాలా యిబ్బందులు కలుగజేసిన సందర్భాలుకూడా ఉన్నాయి. ఎన్నికలసందర్భంలో అనేక విషయాలు దృష్టిలో పెట్టుకొని సమితి అధ్యక్షులు, జిల్లాపరిషత్తు అధ్యక్షులు వారిని తరుచు దూరప్రాంతాలకు మార్పులు చేస్తున్నందువల్ల ఈ ఉపాధ్యాయులు అనేక కష్టనిష్టూరాలకు గురిఅవుతున్న విషయం సభ్యులకు తెలిసిందే. ఇటీవల సందర్భాలలో మంత్రిగారి దృష్టికి తీసుకుని వచ్చాము. వారుకూడా అంగీకరించారు. సరైన, కట్టుదిట్టమైన ఉత్తర్వులు జారీచేసినట్లు వారు ఉపన్యాసంలోకూడా చెప్పారు. మనం దానికి వారిని అభినందించవలసి వుంది. ఇక ముందుకూడా ఈ ప్రభుత్వ ఉత్తర్వులు జిల్లా పరిషత్తు అధ్యక్షులు, సమితి అధ్యక్షులు కట్టుదిట్టంగా అమలుపరిచేటట్లు చూడాలి అని నేను మనవిచేస్తున్నాను.

రెండవది ఆరోగ్య విధానం. ఈ Primary Health Centre ను సమితులకు వప్పచెప్పారు. అదికూడా చాలా సంతోషమయిన విషయం అయితే మారుమూల గ్రామాలలో ఉన్నటువంటి Primary Health Centre కు సరి అయిన రాక పోకలు లేక డాక్టర్లకు ఒక విధమయిన నిరుత్సాహం కలుగుతున్నది. ప్రజలకు సేవ చేసేందుకు వారికి సంతోషదాయకంగా, ఉత్సాహకరంగా లేదు. కలవులమీద వెళ్ళిపోవడమో లేక duty కి రాకుండా పోవడమో జరుగుతున్నది. అక్కడ ప్రజలు వైద్యసదుపాయం లేక చాలా బాధపడుతున్నారు. అక్కడక్కడ డాక్టర్లు వుంటున్నప్పటికీకూడా సమితుల ద్వారా జరిగేటటువంటి మందుల సరఫరా సక్రమంగా లేనందువల్ల అడవిప్రాంతాల్లో వుండే ప్రజలు నానాబాధలు పడుతున్నారు అనే విషయం మంత్రిగారి దృష్టికి మేము తీసుకురావలసి వుంది. అందువల్ల అలాంటి Primary Health Centre లో ముఖ్యంగా డాక్టర్లు ఎక్కడయితే లేరో అక్కడ వారిని వెనువెంటనే నియమించాలని మంత్రిగారిని నేను కోరుతున్నాను. సమితుల ద్వారా సరాఫరా చేసేటటువంటి మందులను ఎప్పటికప్పుడు వెనువెంటనే సరిఅయిన time లో అందజేస్తూ అక్కడ వుండే డాక్టర్లు సరిఅయిన వైద్యసదుపాయాలు ప్రజలకు కల్పించేదానికి సహాయంచేయాలి అని నేను మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

ముఖ్యంగా గ్రామప్రాంతాలలో కుటీరపరిశ్రమలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి అని మంత్రిగారు వారి ఉపన్యాసంలో మనవిచేసినారు. వారిని ఆ విషయంలో అభినందిస్తున్నాను. అయితే సమితుల ద్వారా నిర్వహించే ఈ కుటీరపరిశ్రమలు కుమ్మరి, కమ్మరి, వడ్రంగం మొదలయిన విషయాల్లో ఎక్కువ ప్రోత్సాహకరంగా లేదని మంత్రిగారి దృష్టికి తీసుకొనిరావలసి వుంది. దాని విషయంలో మంత్రిగారు ఎక్కువశ్రద్ధ తీసుకొని ఈ సమితుల్లో, గ్రామాల్లో ఎక్కడెక్కడ ఉత్తేజకరంగా ఇది కేంద్రీకరణ

పద్ధతితో గ్రామపరిశ్రమలను ఎక్కువగా ప్రోత్సహించాలనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని దానిని అభివృద్ధిలోకి తీసుకురావాలని నేను మనవిచేస్తున్నాను.

ఇంకో విషయం, ఈ సమితుల్లో manures సరఫరా విషయంలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. మన వ్యవసాయం వాటిమీదనే ఆధారపడివుంది. ఈ manures ను న్యాయంగా సరఫరా చేయించేటట్లు చూడాలని నేను మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఎక్కడెక్కడ బుల్ డోజర్స్ అవసరమో జిల్లాపరిషత్తు meetings ల్లోను, సమితుల meetings లోను దరఖాస్తులు మనం పెట్టుకుంటున్నాం. కాని దానికి ఏవిధమయిన సమాధానంగాని, ఏ stage లో వున్నది గాని తెలియడంలేదు. ఎవరికి పెట్టుకోవాలనే విషయం కూడా తెలియడంలేదు. ఇటీవల కర్నూలు జిల్లా పరిషత్తు meeting లో దాని విషయం చాలా దూరంగా చర్చించడం జరిగింది. కాని అక్కడ ఉద్యోగులు కూడా ఎవరికి దరఖాస్తులు పెట్టుకోవాలో నిర్ధారణ చేయలేక పోతున్నారు. అందువల్ల ఈ బుల్ డోజర్సు విషయంలో ఎవరికి దరఖాస్తులు పెట్టుకోవాలి, ఎవరిని ఆశ్రయించాలి, ఎవరితో మనం చర్చలు జరపాలి అన్న విషయం వ్యవసాయ మంత్రిగారితో అయితేనేమి, యింజనీరింగు డిపార్టుమెంటులో అయితేనేమి విచారించి ఈ విషయంలో నిర్ధారణగా జిల్లాపరిషత్తులకు తెలియజేయాలని నేను మనవిచేస్తున్నాను.

ఈ వికేంద్రీకరణ పద్ధతిని వారు వచ్చిన తరువాత శ్రద్ధగా అన్ని సమితులు తిరుగుతూ ఈ set-up ను కట్టుదిట్టంతో సఫలీకృతంచేయడానికి కృషిచేస్తున్నారు. దానికి వారిని అభినందిస్తున్నాను, ఈ ఉపాధ్యాయుల విషయంలో, Primary Health Centres విషయంలో, మందులవిషయంలో, కుటీరపరిశ్రమలవిషయంలో పూర్తిగా శ్రద్ధతీసుకుని సఫలీకృతం చేస్తారని మనవిచేస్తున్నాను. నాకు ఈ అవకాశాన్ని యిచ్చినందుకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

*శ్రీ జి. వెంగళరావు (వేంసూరు) : నిన్న ఈ demand పెడుతూ Planning మంత్రిగారు చాలా విపులంగా మాట్లాడారు, నిన్న, ఈరోజున కూడా కొంత మంది సభ్యులు మాట్లాడారు. నేను కొన్ని విషయాలు మీద్వారా మంత్రిగారి దృష్టికి ఆ department కు కూడా మనవిచేస్తున్నాను. 10 సంవత్సరాల క్రితం C. D. programme ను 1952 సంవత్సరంలో అఖిలభారతంలో ప్రారంభంచేసుకున్నాము. 3½ సంవత్సరాల క్రితం ఆంధ్రరాష్ట్రంలో అధికార వికేంద్రీకరణ పెట్టుకొని జిల్లా పరిషత్తులను, పంచాయితీ సమితులను ప్రారంభం చేసుకుని కార్యక్రమం వేసుకున్న తరువాత, నిన్న మంత్రిగారి ఉపన్యాసంలో, యింత అనుభవం తరువాత, కొన్ని కుదింపులు, మార్పులు చేసుకోవలసిన అవసరం ఉన్నది అన్నారు. లేకపోతే ఈ కార్య

క్రమం విజయవంతంగా సాగదని ఒక అభిప్రాయానికి వచ్చారు. అట్లా అనుకునేవారిలో నేను ఒకడిని. 24 లక్షల రూపాయలు, కొంతమంది ఉద్యోగులను తగ్గించి, పొదుపు చేసుకునే కార్యక్రమాన్ని కూడా మనం పెట్టుకున్నాం. అదే సందర్భంలో రాష్ట్రంలో జిల్లాపరిషత్తులనుంచి, సమితులనుంచి ఒక ఆందోళన లేకపోలేదు. Deputy Secretaries, Managers వుండాలని ఆందోళన వున్నమాట నిజం. అయినా ఈ అత్యవసర పరిస్థితుల్లో కొంత పొదుపు చేయవలసి వున్నది గనుక మనం అంగీకరించక తప్పదు.

రెండోవిషయం Minister గారు చెప్పారు. ఇప్పుడు వున్నటువంటి Blocks stage-2 అయిన తరువాత వాటికి ఆర్థికంగా వనరులు ఏలా అనే విషయం మనం ఆలోచించుకోవాలి. అలా ఆలోచించినట్లయితే stage-1 లో గాని, stage-2 లో గాని పంచాయితీ సమితుల Head quarters కు ఖర్చు సంవత్సరానికి 1 లక్ష 10 వేల రూపాయల వరకు అవుతున్నాయి. Stage-2 లో Government of India నుంచి grants రానప్పుడు ఈ Blocks ఎట్లా నిర్వహణ చేయాలి? General Revenue నుంచి ప్రతి Block కు ఒక లక్షరూపాయలు వస్తున్నాయా అని ఆలోచిస్తే యే కృష్ణా, గోదావరి జిల్లాలలో ఉన్నటువంటి Blocks కో తప్ప సామాన్యంగా మిగతా Blocks కు 60, 70 వేలు కన్నా రాదని, వాటి నిర్వహణ ఎట్లా సాధ్యమో Minister గారు చెప్పారు. ఈ blocks ను మనం కుదింపు చేసుకుంటే 2 కోట్లు పైచిలుకు దానినినుంచి ధనాన్ని మిగల్చవచ్చు.

ఇదే సందర్భంలో Minister గారికి, Department వారికి నేను ఒకటి మనవిచేస్తున్నాను. ఈ పొదుపు చేసినప్పుడు జాగ్రత్తగా ఆలోచించుకోవాలి. Government of India వారు C. D. programme ప్రకారం ఇచ్చేటటువంటి డబ్బు ఏమైనా మనకు ఈ రెండుకోట్ల కంటె తగ్గుతుందా, ఎక్కుతుందా ఆ లెక్క కూడా ఒకసారి చూడవలసిందని నేను కోరుతున్నాను. రెండుకోట్లు savings అయినా వస్తుందని మనము లెక్క వేసుకొన్నాము. కాని ఈ Blocks తగ్గించుకోవడంవల్ల, Government of India వారి grant ఎంత తగ్గుతుందని లెక్కవేయాలని వారిని కోరుతున్నాను. అంతేకాకుండా బొంబాయిలో, మైసూరులో రెండు Blocks ను ఒక administrative unit గా పెట్టిన సందర్భాలుకూడా ఉన్నాయి. అది మంచిదేమో ఒకసారి పరిశీలించాలి. ఏమైనప్పటికి అనేక మార్పులు అతిత్వరగా చేయడం కూడా అంత మంచిది కాదేమో అనిపిస్తుంది. కానేపు managers ను పెట్టడం, కానేపు Deputy Secretaries కు పెట్టడము, తీసివేయడము లేకపోతే Commissioner Panchayat Raj అని పెట్టడము, మళ్ళీ Deputy Commissioners పెట్టడము, వారిని తీసివేయడము ఈవిధంగా కాలము గడిపితే లాభము లేదేమోనని అనుకొనేవాళ్ళలో నేను ఒకడిని. ఏదైనా ఒకపద్ధతిని అవలం

వించినప్పుడు 3, 4 సంవత్సరాలైనా దానిని చూడండి, దానిలో defects ఏమైనా ఉంటే అప్పుడు మనము మార్చుకోవచ్చు. మరి ఈనాడు కొన్ని మార్పులు చేశామంటే వాటిని గురించి మనము చేసేదేమీలేదు. కాని Blocks delimitation విషయంలో మరొకసారి పునరాలోచించుకోవాలి. Stage-II Blocks కు వాటి కాలము అయిపోయిన తరువాత, వాటికి ఆర్థికవనరుల గురించి ఇప్పుడే మనం ఆలోచించుకోవాలి. Fourth plan లో ఏమి provision ఉంటుందో అర్థం కావడంలేదు. తరువాత జిల్లాపరిషత్తుల విషయం కూడా ఆలోచించాలి. ఎందుచేతనంటే, రేపు అక్టోబరు తరువాత అన్ని సమితులు అయినప్పుడు, జిల్లాపరిషత్తులు చేసేటటువంటి functions ఏమిటి ? సంవత్సరానికి ఒకకోటి పై చిల్లర రాష్ట్రంలో ఉన్నటువంటి జిల్లాపరిషత్తులకు establisment charges కు అవుతున్నది. ఇంత మొత్తము పెట్టుకొని జిల్లాపరిషత్తులను నడిపితే, ఇవి చేసేటటువంటి పని 1, 2 నెలల కొక పర్యటన co-ordination చేసుకోవడము. High Schools, middle schools నడపడానికి ఇంత పెద్ద సంస్థలు కావాలా ? లేకపోతే, వాటికి ఇంకేవైనా విధులను అప్పగించడానికి ప్రయత్నం చేయాలి. ఇవి తీసివేయాలని ఎవరో అంటున్నారు. నాకు కూడా దాంట్లో అభ్యంతరం లేదు. నేను అవి ఉండాలని పట్టుపట్టేవాడిని కాను. ఎందుచేతనంటే, కోటిరూపాయల పైన establisment charges కు భర్తు పెట్టేటప్పుడు, వారికి కొన్ని కార్యక్రమాలు మనం అప్పగించాలి. చిన్నచిన్న కార్యక్రమాలు సమితులకు hand over చేయాలి. ఇదివరకు ఒకసారి చెన్నా రెడ్డిగారు అన్నట్లుగా rural electrification, industrial estates, roads మొదలైనటువంటి వన్నీ జిల్లాపరిషత్తులకు ఇచ్చి, వారు కొన్ని కార్యక్రమాలు చేస్తే బాగుంటుంది. అంతేకాకుండా వాటికి కొన్ని Departments, Veterinary Departments, Agricultural Departments ఇటువంటివి కలపవలసిన అవసరం కూడా ఉన్నది. District Educational Officer separate గా ఉన్నందువల్ల లాభములేదు. ఈ కార్యక్రమా లన్నింటిని జిల్లాపరిషత్తులకు అప్పగించినప్పుడు, వాటిని కూడా కలిపే ఆ కార్యక్రమాలు చేసుకొంటే బాగుంటుందని అనుకొనేవాళ్ళలో నేను ఒకడిని. తరువాత ఈ జిల్లాపరిషత్తులు ఉపాధ్యాయులను విపరీతంగా transfer చేస్తున్నాయని, council లోను, ఇక్కడ కూడా కొంతమంది చెప్పారు. దీనివల్ల పెద్ద గందరగోళము వస్తుందనేది ఇదివరకు నుంచి వింటున్నాము. Minister గారు కూడా అందరికి D. O. letters వ్రాసినారు. నేను అనుకొనేది, ఇది కొద్దిగా జరిగినా, ఇది ఒక ప్రచారముగా చేయడానికి పూనుకొని ఆవిధంగా చెప్పుతున్నారేమో అనిపిస్తుంది. ఇది ఈ మూడు సంవత్సరాల నుంచి ఇచ్చినటువంటి కొత్త అధికారము కాదు, ఇప్పుడైతే జిల్లాపరిషత్తులు ఉన్నాయనుకోండి, ఇంతకుముందు 40 సంవత్సరాల నుంచి జిల్లా బోర్డులకు ఉన్నటువంటి అధికారమే ఇది. Primary Education, Secondary Education కూడా జిల్లాబోర్డులే నడిపేటటువంటివి. అందువల్ల, దీనికి

ఇంత పెద్ద బ్రహ్మాండమైన ప్రచారం ఎందుకు జరుగుతుందో నాకు అర్థం కావడంలేదు. నేను ఈ సందర్భంలో ఒకటి మనవి చేయదలచుకొన్నాను. జిల్లాపరిషత్తులకు ఈవిధంగా teacher ను transfer చేయడం ఒక సంతోషకరమైన విషయమూ, దానివల్ల వారికి ఒక పెద్ద ఘనత వస్తుందని నేను అనుకోను, D. P. I. లెవెల్‌లోను, గవర్నమెంటు లెవెల్‌లోను జరిగే transfers కంటె, జిల్లాపరిషత్తులలో తక్కువే జరుగుతున్నాయని మనవిచేస్తున్నాను. కావాలంటే, figures కూడా చూపించి రుజువు చేయగలను. ఈ transfers చేసినందువలన జిల్లాపరిషత్తులకు చెడ్డపేరు రావడం తప్ప మంచిపేరు రావడానికి వీలులేదు. అధికారులైతే ప్రజానీకానికి వ్యతిరేకంగా చేసినా, ఆయన transfer అయిపోతాడు. ఇక ఆయనను అడిగేవాళ్లు లేరు. కాని జిల్లాపరిషత్తు అధ్యక్షుడు transfer అయ్యేటటువంటివాడు కాదు ఆ పదవి పోయినా, ఆ జిల్లాలోనే ఉంటాడు. అధికారులైతే, దేశమంతటికి వ్యతిరేకం అయినప్పటికి, తన superior officer కు చాలా obedient గా ఉంటే, అతనికి confidental report బాగా వ్రాయబడుతుంది. అతనికి promotion వస్తుంది. జిల్లాపరిషత్తు అధ్యక్షులకు confidental reports వ్రాసేవారు ప్రజలే. వోటర్లు దగ్గరకు వెళ్లినప్పుడు, అవి పనికివస్తాయి. ఆయన ఏ పొరబాటు చేసినాగాని దానిని ఆయన అనుభవించక తప్పదు. అందువల్ల వారు జాగ్రత్తగా ఉంటారు. అందువల్ల కొంతమంది కేవలం ప్రచారంకోసం ఈవిధంగా చెప్పుతూఉంటే, దానికి ప్రాముఖ్యత ఇవ్వవలసిన అవసరంలేదు. వాళ్లు అంత అజాగ్రత చేయరు అని నేను మనవిచేస్తున్నాను. తరువాత minor irrigation, జిల్లా పరిషత్తులకు స్వాధీనం చేశారు. ఈ మధ్యనే కొత్తగా ఒక G. O. issue చేశారు. The executive services అన్నీ కూడా Chief Engineer, Local administration కు అప్పగించారు. ఒక విషయం మాత్రం మంత్రిగారికి మనవిచేయ దలచుకొన్నాను. minor irrigationకు funds సరిగా దొరకకుండా, staff సక్రమంగా లేకుండా జిల్లా పరిషత్తుకు చెడ్డపేరు ఎందుకు తీసుకొని వస్తారో నాకు అర్థంకావడం లేదు. Works transfor చేసినప్పుడు, దానికి డబ్బు కావాలి. Work laod ప్రకారం staff ఇవ్వకుండా, staff అంతా P. W. D. వాళ్ళ దగ్గర పెట్టుకొని కాగితాలు మాత్రం అన్నీ వాళ్ళ చెత్తిమీదపడవేస్తే దానివల్ల చెడ్డపేరు రాక ఏమవుతుంది? Funds కొరకు Board of Revenueకు వ్రాస్తే, ఇంతవరకు releases లేవు. ఇట్లాంటి అవకతవకలు ఉంటే, ప్రజాస్వామిక సంస్థలకు, స్థానిక సంస్థలకు చెడ్డపేరు తీసుకురావడం తప్ప మరేమికాదు. Funds ఇచ్చినప్పటికి, మరి, ఇందాక Minister చెప్పినట్లుగా, ఈ కార్యక్రమాలు ఇచ్చేటప్పుడు staff కూడా కావాలి. Staff విషయం గురించి, ఒకటి మనవిచేస్తున్నాను. జిల్లా పరిషత్తులకు వీటిన్నిటికి కూడా separate staff ఉండాలి. ఇప్పుడు అరువు తెచ్చుకొన్నటువంటి services పనికి

రావు. లేకపోతే పంచాయితీ రాజ్ services కే engineering staff వారందరిని కూడా పెట్టుకోవాలి. అదే రకంగా ఇంకొకటి కూడా మనవిచేయక తప్పదు. ఈ servicesలో ఉన్నటువంటి Village Level Workers ఎంతకాలమైనా Village Level Workers గానే పనిచేయాలంటే, వాళ్ళకు incentive ఏమిటి అని అడుగుతున్నాను. వారికి incentive ఇవ్వాలంటే, పంచాయితీ రాజ్‌లో Executive officer గా వారిని promote చేయడానికి కూడా అవకాశాలు ఉండాలి. నిన్న మంత్రిగారు మాట్లాడుతూ, Co-operative ఉద్యోగులను, Section Officerను, వాళ్ళందరిని కూడా రెండవ బ్లాకులకు ఒక్కొక్కరిని పెట్టే కార్యక్రమం కూడా ఉన్నదని చెప్పారు. అదే రకంగా ముఖ్య సేవికలు గురించి, S. E. Os గురించి కూడా ఆలోచిస్తే బాగుంటుంది. వారి ప్రయోజనం కన్న, వారిని రెండేసి Blocks కు ఒకరినివేస్తే కొంత డబ్బు మిగల్చగలుగుతాము. తరువాత Volunteer దళాల విషయంలో కూడా నిన్న చాలా రాజకీయమైనటువంటి ఉపన్యాసము జరిగింది. నిజంగా అందరికి దేశభక్తే ఉంటే, ఈ Volunteer దళాలే అక్కరలేదు. శ్రీకృష్ణగారు జిల్లా పరిషత్తులు గురించి ఎప్పుడు చెప్పినా, అల్లూరి బాపినీడుగారు West Godavari, వారి దృష్టిలోకి కనపడుతారు.

శ్రీ ఎ. శ్రీకృష్ణ : అల్లూరి బాపినీడుగారిది మాజిల్లా కాదండి.

శ్రీ జె. వెంగళరావు : పొరబాటు, మీరు కాదండి, వంకా సత్యనారాయణ గారు చెప్పింది. ఈ సింధ్రీ ఎరువుల బస్తాల విషయం ఏదో పక్షపాతంగా చేస్తున్నారని అన్నారు. ఈ బస్తాలు ఏ ప్రాంతాలకు ఎక్కడ పంపించుకొనేది Chairman చేయడు. వారు చదివారో లేదో తెలియదు. ఏ బ్లాకుకు ఎన్ని టన్నులు అనేది Standing Committee తీర్మానం చేస్తుంది. ఈ సింధ్రీ బస్తాల విషయంలో అసలు తలనొప్పి వస్తుంది. Marketing వాళ్ళ తోడ్పాటుతో Deputy Registrar, District Agriculture officer వాళ్ళంతా ఈ వ్యవహారం చూస్తారు. ఇట్లా తెలుసుకోకుండా జిల్లా పరిషత్తు నెత్తిమీద దుమ్ముపోసేస్తే లాభంలేదు.

కమ్యూనిస్టులు తాము దేశభక్తితో పనిచేస్తున్నట్లు చెబుతున్నారు. వారికి నిజానికి దేశభక్తి ఉన్నదో లేదో నాకు తెలియదుగాని వారు ఒక ప్రక్క దేశభక్తితో పనిచేస్తున్నామని చెబుతూనే మరో ప్రక్క "రక్త కన్నీరు" డ్రామాలు వేస్తున్నారు–వట్టికన్నీరు కూడా కాదు–రక్తకన్నీరు. కన్నీటి దగ్గరనుండే వాళ్ళకు రక్తమే. ఆ డ్రామాలో దేశరక్షణనిధికి ఇవ్వవద్దని ప్రజా వ్యతిరేక ప్రచారం చేస్తున్నారు–కాబట్టి రక్షణ కమిటీలలో వారిని మినహాయిస్తూ ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం సమంజసమైనది. మన ప్రణాళికలు విజయవంతం చేయటానికి ప్రభుత్వం కొత్త నిర్ణయాలు తీసుకొనేటప్పుడు–బాగా ఆలోచించి తీసుకోవాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : అధ్యక్షా, పంచాయితీ రాజ్యం మూడేళ్ళ క్రిందట ఆరంభమైంది. "Some thought it was an experiment, some others felt it was a tamasha while the far-sighted saw in it a revolutionary change in the administration at the block and district level.

అని మంత్రిగారు వాడిన భాషలో ఉంది–పంచాయితీ రాజ్యం దేశంలో కావాలనుకొన్న రోజుల్లో–మనం పరిపాలనలో నిజమైన విప్లవం తీసుకురావాలనే ఉద్దేశంతో మాట్లాడుకొన్నాము–ఇప్పుడు నిజమైన విప్లవం వచ్చిందా? విలేజిలెవెల్‌లో ప్రజలకు అధికారం ఉన్నదా? కేంద్రీకరించబడిన సెంట్రల్ గవర్నమెంట్ పరిపాలనా పద్ధతే, రాష్ట్రములోను, జిల్లాలలోను, చివరను పంచాయితీలవరకు తీసుకువెళ్ళి ఒకే మూసలో పోసిన విఘ్నేశ్వరుని మోస్తరుగా తయారైందని చెప్పవలసి వస్తున్నది. పంచాయితీ రాజ్యానికి సంబంధించి ఇపుడు ఉన్నటువంటి ఏర్పాట్లు, పంచాయితీ రాజ్యం ద్వారా మనం ఆశించిన లక్ష్యాలు సాధించటానికి వీలుకావని మనవిచేస్తున్నాను. మన అధికారం స్థిరీకృతం అయ్యే మోస్తరుగా జిల్లా పరిషత్తులను, పంచాయితీ సమితులను ఏర్పాటు చేసినట్లయితే పంచాయితీ రాజ్యం యొక్క లక్ష్యాన్ని సాధించలేము–అది వట్టికలక్రింద ఉండి పోతుందని మనవిచేస్తున్నాను. పంచాయితీ సిమితిలో మెంబర్స్ గ్రామ పంచాయితీ ప్రెసిడెంట్స్–ఎంతమంది గ్రామ పంచాయితీ ప్రెసిడెంట్స్‌కు పంచాయితీ సమితిలో జరుగుతున్న వ్యవహారాలు తెలుస్తున్నవి? స్టాండింగ్ కమిటీలలో మెంబర్స్ కానటువంటి ప్రెసిడెంట్స్ తమ ఏరియాలో ఏమి జరుగుతున్నదో గుమ్మందగ్గర నిలుచుని బంట్రోతు గుమస్తాలను అడిగి తెలుసుకో వలసిందేగాని పంచాయతీ సమితులలో ఇవన్నీ రావు. పంచాయితీ సమితులలో అయితేనేమి, జిల్లా పరిషత్తులలో అయితేనేమి, స్టాండింగ్ కమిటీలలోలేని వారికి అసలు ముఖ్యంగా మంత్రిగారు ఆలోచించవలసిన విషయము. జిల్లా పరిషత్తులు పోయినా పరవా లేదు–పోవలసిందేనని నేను ఇదివరలో మనవిచేశాను. జిల్లా పరిషత్తులు అనవసరమని–జిల్లా పరిషత్తువట్టి "ఇంటర్ మీడియేటరీ" బాడీ. అది కో ఆర్డినేటింగ్ బాడీ అనే ఉద్దేశంతో మొట్టమొదట మన వాళ్ళు దీనిని సూచనచేసి ఉండ వచ్చును. అది కో ఆర్డినేటింగ్ బాడీ కాదు–అది శాంక్షనింగ్ బాడి. శాంక్షన్స్ ఆపుచేసే బాడి. పీకమీదకు "Damocles Sword" గా ఉండే బాడీగా, అది ఇప్పుడు తయారైనది. కాని సమితులు గ్రామాలకు సంబంధించి గ్రామాల దగ్గర ఉంటాయి. సమితి మెంబర్స్ గ్రామాల మధ్య ఉంటారు–అందుచేత సమితిలో ఉన్న గ్రామ పంచాయితీ ప్రెసిడెంట్స్ యావన్మందికే అన్ని వ్యవహారాలు తెలిసే మోస్తరుగా ఏర్పాట్లు జరిగినట్లయితే కొంతవరకు గ్రామాలలో ప్రజారాజ్యం ఏర్పడిందని మనం చెప్పటానికి అవకాశం ఉంటుంది. నిజమైన ప్రజారాజ్యం ఇది అన్న భావం గ్రామాలలో విస్తరణ కాకపోవటానికి ఉన్నవద్ధతులు ఎమిటో చూడండి–వాళ్ళకి

ప్రజాస్వామ్య భారం ఉండాలని చెబుతూ మనం ఏమి చేశాం? అప్పుడుచేసిన సంస్కరణలు 36వ పేరాగ్రాఫ్‌తో ప్రారంభిస్తారు—

The salient features of the reorganisation are the abolition of the offices of the Commissioner of Panchayatraj at Hyderabad, Kurnool and Kakinada, taking over of the revisional and appellate powers vesting in the Commissioner of Panchayatraj by the Government in the Planning and Local Administration Department or by an officer of the Planning and Local Administration Department (Now Planning and Panchayatraj Department) designated for that purpose, delegation of powers and functions vesting in the Deputy Commissioners of Panchayati Raj and the Assistant Commissioners of Panchayatiraj to the Colltctors and the Revenue Divisional officers and functioning of the District Panchayat Officer as a distinct wing in the Collectorate with the District Panchayat Officer working as Personal Assistant to the Collector in all matters relating to Panchayats and allied institutions.

గవర్నమెంటు అంటే మంత్రి పదవి. అది పొలిటికల్ పార్టీ అవుతుంది. నిత్య వ్యవహారంలో, కంట్రోలులో, డిసిప్లినరీ కార్యక్రమంలో, పొలిటికల్ ఇన్‌ఫ్లుయన్స్ ఉండకూడదు అని ఇందులో ఉన్న ముఖ్యమైన ఉద్దేశం ఇపుడు దీనివల్ల చెడిపోయింది. అపలేట్ పవర్స్, రివిజనరీ పవర్స్ గవర్నమెంట్ తీసుకొన్నప్పుడు అది పేరుకు మాత్రమే అపలేట్, రివిజన్ అవుతుంది. అది ఎగ్జిక్యూటివ్ యొక్క పార్టీ యొక్క, గ్రూపు యొక్క లక్ష్యాలను, పద్ధతులనుబట్టి పోతుందని నేను ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. ఎగ్జిక్యూటివ్ పార్టీ జ్యుడిషియల్ పార్టీ అవటం సమాజంకాదు— రివిజనరీ పవర్స్, ప్రభుత్వం (అంటే మంత్రిగారు) తీసుకోవటం- డిమాక్రసీయొక్క నాళనానికి విత్తనాలు బాగావేసి నీళ్ళుపోసినట్లు అవుతుందని మనవి చేస్తున్నాను. అంతేగాక "Taking over the revisionary and appellate powers vested in the Panchayatiraj by the Government" చేశారు— కలెక్టరు అన్నది జిల్లాలో ఎగ్జిక్యూటివ్ అథారిటీయొక్క చిహ్నము. ఎగ్జిక్యూటివ్ ఇన్‌ఫ్లూయన్స్ లేకుండా పంచాయితీలు సెపరేట్‌గా, ఇండిపెండెంట్‌గా ఉండాలి— డెమాక్రటిక్ ఇన్‌ఫ్లూయన్స్ పంచా

యితీలలోకి బాగా వెళ్ళేమో స్తరుగా ఉండాలి. కాని ఇప్పుడు కొసకు ఆ పంచాయితీ ఆఫీసర్సును "as a district wing of the Collectorate" చేశారు. దీనితో పంచాయితి రాజ్యలక్ష్యము పూర్తిగా పోయింది. పంచాయితీ ఆఫీసరు కలెక్టరు క్రింద శాఖాదారు అయిపోవటం– ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ పాస్ చేయడం– ఈ ఏర్పాటు ఎప్పుడైతే జరుగుతున్నదో అప్పుడే గ్రామాలలో ప్రజారాజ్యం తీసుకురావాలనే మన విప్లవ లక్ష్యం– పంచాయితీ రాజ్యలక్ష్యం– చెడిపోయింది. ఇదివరకు గ్రామాలలో ఏవైనా తగాదాలు వచ్చినపుడు గవర్నమెంటుతో సంబంధంలేని కోర్టులద్వారా పరిష్కరింపబడే అవకాశం ఉండినది. But Civil Courts cannot now grant any permanent or temporary injunctions or make any interim orders in the conduct of elections. అని మార్పు చేస్తున్నారు. అనేక రకాలుగా ఎలక్షన్స్‌లో తగాదాలు వస్తాయి. అధికారం అన్నది ప్రతివారికి వాంఛనీయం అయినది. వారికి తగినా, తగకపోయినా అందరూ అధికారం కోరుతున్నారు– ఇటువంటి సందర్భంలో ఎలక్షన్స్‌లో తగాదాలు రావడం సహజము. దీనికి గవర్నమెంట్ పవర్ తీసుకొని, కోర్టులకు ఉన్నా యీ చిన్న అధికారంకూడా ఎప్పుడైతే తీసివేశారో, అప్పుడు ఎలక్షన్స్ ఆపటానికి కోర్టులకు వీలులేకుండాపోతున్నదని మనవి చేస్తున్నాను. అపలేట్ పవర్స్ రివిజరీ పవర్స్ ప్రభుత్వం తీసుకొని ఎప్పుడైతే పంచాయితీఆఫీసర్సును కలెక్టర్ యొక్క శాఖాదార్లుగా మార్చారో అప్పుడే మన యొక్క లక్ష్యం చెడిపోయిందని మనవి చేస్తున్నాను. పంచాయితీరాజ్యం లక్ష్యం సాధించటానికి వీలుకానటువంటి ఏర్పాట్లు ఇప్పుడు జరుగుతున్నవి– కారు వెడుతుంటే దారికడ్డంగా బ్రేక్ జామ్ అయిపోయిన మోస్తరుగా యీ కొత్త పద్ధతులు ఇందులో వచ్చాయి. వీటిని మనం ఎంత శ్రమగా తప్పించుకొంటే అంతమంచిదని మనవి చేస్తున్నాను. ఒక యాక్టు అప్పుడే pass చేశారు– ఆ యాక్టులో యీ ఏర్పాట్లన్నీ చేశారు. కొన్ని ఎక్జిక్యూట్ ఆర్డర్సుద్వారా చెప్పారు. మనం అనుకొన్న లక్ష్యం ఒకవైపున ఉంది. మనం అనుసరిస్తున్న మార్గం మరొక వైపున ఉంది. ప్రజలరాజ్యం ప్రజలకు అప్పగించాలనే ఉద్దేశం మంత్రిగారు సాధించాలనుకొన్నట్లయితే ఇటువంటివన్నీ తీసివేయాలి. ఆ గ్రామ ప్రజల పరిపాలనా వ్యవహారాలలో ఇక్కడి మంత్రిమండలికి సంబంధంలేని మోస్తరుగా చేసుకోవాలి. జిల్లా పరిషత్, సమితి వ్యవహారాలతో మాకేమీ సంబంధం లేదంటారు. కాని జిల్లా పరిషత్ ప్రెసిడెంటును ఏర్పాటు చేసుకోవాలంటే ఇక్కడ మంత్రిగారు ఆపరిషత్ మెంబర్స్‌ను రప్పించి, ఎవరు జిల్లాపరిషత్ ప్రెసిడెంట్‌గా ఉండాలి అన్నది ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ ఏర్పాటుచేసి, అక్కడకు పంపిస్తున్నారు– ఇక్కడ చేయబడిన నిర్ణయం అమలు కావటం కొరకు వారి మనిషిని కూడా పంపిస్తున్నారు. అయితే ఒకసారి వీరు అనుకొన్నట్లు అవుతుంది. లేదా– దాని యొక్క లాభం రెండవ గ్రూపువారికి కలుగుతుంది. ఇది నిన్నగాక మొన్న శ్రీకాకుళం జిల్లాలో జరిగిన వ్యవహారము.

మాకు గ్రూపులు లేవు అంటాడు. బహుశః మంత్రిగారి దృష్టిలో గ్రూపులు లేవు. కాని orders పడుతూఉంటాయి, ఒకప్పుడు ఒకజిల్లాలో ఒక వ్యవహారం జరిగింది. సమితియొక్క head quarters ఫలానా స్థలంలో ఉండాలని 3rd majority pass చేస్తే అది తప్పించేసి మరొకచోట head quarters వారు అనుకొన్న మోస్తరుగా యిచ్చిన ఉదంతం విశాఖ జిల్లాలో జరిగింది. గ్రూపులు లేవు అంటే మనవి చేస్తున్నాను. ఏకారణంచేతనో group effect కనిపిస్తుంది. బహుశః వారిఉద్దేశ్యంలో ఉండకపోవచ్చును. మరొక జిల్లాలో no confidence motion pass చేస్తే సమితి ప్రేసిడెంటును remove చెయ్యాలి. ఎన్ని నెలలు అయింది. ఒకప్పుడు యిక్కడ ప్రశ్నలు కూడ వచ్చాయి. ఎన్నో నెలలక్రిందట no confidence motion pass చేస్తే సమితి president ను remove చేయడంలేదు. 300 సమితులలో 2 చోట్ల జరిగినాయి. మిగిలినచోట్ల ఎక్కడా జరగలేదు అనుకోండి. మనయొక్క పంచాయితీ రాజ్య లక్ష్యాన్ని పాడు చేయడానికి రెండే చాలు అంటాను. పంచాయితీరాజ్యం నడిపించాలనే ఉద్దేశ్యంతో నేను మనవి చేస్తున్నాను. మంత్రిగారు personalగా తీసుకోవద్దని మనవి చేస్తున్నాను. ఎప్పుడైతే power ఈ విధంగా మన చేతులలో పెట్టుకుంటామో అప్పుడు యిటువంటి ordersఏవైనా వస్తాయి. ప్రజలకు రాజ్యం అప్పజెపుతున్నామని చెపుతూకూడ యిదంతా యిక్కడనుంచి నడిపిద్దామనే ఉద్దేశ్యం ఎప్పుడైతే ఉంటుందో అప్పుడు యిటువంటివి జరగడానికి అవకాశాలు ఉంటాయి. కొంతమంది తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఒకప్పుడు తీవ్రమైన భాష మాట్లాడినట్లయితే మనకు కష్టంగా ఉంటుంది. గాంధిమహాత్ముడు, ప్రకాశం పంతులుగారు చెప్పిన మోస్తరుగా స్వయంపోషకమైన గ్రామస్వరాజ్యం సంస్థాపన చేయడానికి, మనయొక్క లక్ష్యం సాధించడంకోసం యివన్నీ అడ్డు వస్తున్నాయి. త్వరలో యివన్నీ మార్పించడానికి మంత్రిగారు ప్రయత్నం చేస్తారని నేను ఆశిస్తున్నాను. ఆయన మాట్లాడుతున్నప్పుడు ఆవేశంతో మాట్లాడుతున్నారు, ఆయన ఆ లక్ష్యం మనస్సులో స్థిరీకృతం చేసుకొని మాట్లాడుతున్నారు. ఆ లక్ష్యం నెరవేరుద్దామనే ఉద్ధేశ్యం ఆయన గొంతుకలో, వాక్కులో కనిపిస్తున్నది. అందుకోసం చెపుతున్నాను. కానటువంటి వారికి నేను చెప్పి లాభంలేదు. చెప్పనుకూడ. ఈ విధంగా చెప్పడంవల్ల విమర్శనాపూర్వకంగా తీసుకోక, ఈ మోస్తరుగా అడ్డంకులు త్రోవలో ఉన్నాయి. మనం నడుస్తున్న త్రోవ శిలావృతమై, కంటకావృతమైన త్రోవ మోస్తరుగా ఉన్నది. కాబట్టి ఇటువంటివన్నీ తప్పించవలసిందని చెప్పడంకోసం యివి మనవిచేస్తున్నాను. వెంగళరావుగారు చెప్పినట్లు ఎప్పటికప్పుడు చాల changes చేస్తున్నారు. ఇన్ని changes చేసినట్లయితే చాలాకష్టం అవుతుంది. ఎప్పుడూకూడ రాజ్యం బాగా నడవాలి అనేటట్లయితే 10 సంవత్సరాలవరకు ఫలానా anticipations ప్రకారం ప్రజలు నడుచుకొవచ్చుగదా అనే ఉద్దేశ్యం ఏర్పాటు కావాలి. లేకపోయినట్లయితే యిబ్బందులు వస్తాయి. Too many changes చేయకూడదని నేను

కూడ వారితో agree అవుతున్నాను. జిల్లా పరిషత్ విషయమైకూడ మనవి చేశాను. అవి తప్పకుండా abolish చేయవలసిందే. సమితులు ప్రజలకు బాగా దగ్గిరగా ఉన్నటువంటివి. సమితులకే మిగిలిన అధికారాలన్నియిచ్చి వారిచేతే అన్నిపనులు చేయించవలసింది ఆ పనులుకూడ వారు సక్రమంగా చేస్తారు. ఇవ్వాళ చేతకాదు అని మనం అనుకోనక్కరలేదు. ప్రజల్లో common sense చాలఉన్నది మనం ఇక్కడ భయపడిపోతూ ఉంటాము. హైదరాబాదునుంచి మనయొక్క guidance లేకపోయినట్లయితే అక్కడ సమితివాళ్లు ఏమి మాట్లాడలేరేమోనని, నాలుగురోజులు వదలివేసినట్లయితే తప్పకుండా చేస్తారు. తగిన ఉద్యోగస్థులు ఎలాగ ఉండనే ఉంటారు. ఇక్కడనుండి political guidance తప్పించివేస్తే ప్రజారాజ్యం స్థిరపడుతుంది. స్థానికంగా ఉన్నటువంటి officers, ఆరితేరినవారు advice యిచ్చినట్లయితే ఫరవాలేదుగాని ఇక్కడనుంచి political guidance ఎప్పుడైతే వెడుతుందో అప్పుడు ప్రజారాజ్యం మరో మోస్తరుగా ఉంటుంది. అందుచేత ఎంత శుద్ధి అయినటువంటి లక్ష్యం అయినప్పటికీ సాధించడానికి వీలులేదు అనే ఆవేదన మన అందరి మనస్సులలో ఉన్నది. ఎంత వేగిరం యిప్పుడు ఉన్నటువంటి political influence కు సంబంధంలేకుండా సమితులలో గ్రామాలలో రాజ్యం, దానియొక్క వ్యవహారాలు అన్నీ ఏర్పాటు చేస్తామో అంత వేగిరం మరకు constitution లో వ్రాసినటువంటి 'Village as the unit of self-Govenment' 'Village as the unit of Swaraj' అనే లక్ష్యం కూడ సాధించడం అవుతుంది. ఇక్కడనుంచి చుక్కలమోస్తరుగా సీసాలోనో funnel లోనో వేసి వారికి యిచ్చేది స్వరాజ్యం కాదు. వాళ్ళకు ఉన్నటువంటి స్వరాజ్యం వారు అనుభవించేలాగ వాళ్ళందరికి co-ordinate చేసే పద్ధతిలో పైనఉన్న కేంద్ర ప్రభుత్వం ప్రవర్తించే విధంగా మనం ఏర్పాటు చేసినట్లయితే నిజంగా మనం ఆరంభించిన పంచాయితీరాజ్యం, community development యివన్నీ బాగా జరుగుతాయి. లేకపోయినట్లయితే చాల యిబ్బంది అయిపోతుంది. ఎక్కడికి వెళ్ళినప్పటికి తాముకూడ వినేఉంటారు, మంత్రిగారుకూడ తప్పకుండా వినేఉంటారు. చాలా over-lapping of services అయిపోయి కొట్టుకొనకు విసుగువచ్చి, ఈ community development యిదంతా ఎందుకండి waste అంటున్నారు. మంచిపని చేసినప్పటికి పైవాళ్ళకు దురభిప్రాయం కలిగేవిధంగా మనం ఎందుకు ప్రవర్తించాలి అని మనవి చేస్తున్నాను. మన set up ఆ విధంగా ఉన్నది. ఈ over-lapping అంతా పోవాలి. ఎవరు ఏపని చేయాలో తెలుసుకోవడంకూడ చాల కష్టంగా ఉన్నది. ఇప్పుడు మాకు ఉన్నటువంటి ఏర్పాటులలో పేరు జిల్లా headquarter అని ఉంటుంది కాని ఇంజనీర్స్ అంతమంది ఒకచోటఉండరు. ఆ headఅంతా quarter అయిపోయింది. విశాఖపట్టణంలో ఒకరు ఉంటారు, అనకాపల్లిలో ఒకరు ఉంటారు, ఏలూరులో ఒకరు ఉంటారు. విజయనగరంలో ఒకరు ఉంటారు. ఉదాహరణకు మనవి చేస్తున్నాను. గౌరిపట్టణం అని ఒకగ్రామం ఉన్నది. దానిప్రక్కన పెద్ద ఏరు ఉన్నది. ప్రవాహం

వచ్చింది. వర్షాలలో ప్రవాహం రావడం మామూలు. అందులో మాజిల్లాలో కొండలు హెచ్చుగా ఉంటాయి. ప్రవాహం తొందరగా వస్తుంది. వచ్చినప్పుడు అక్కడ ఏటి కట్టు కొట్టుకుపోయింది. గ్రామంలోకి నీరు ప్రవహించి sand cast అయింది. అది నేనుపోయి చెప్పాను. చెపితే వారిద్దరికి చర్చ వచ్చింది. ఇది maintenance work లేక new investigation work అని P. W. D. దగ్గరకు వెడితే యిది maintenance work మేము చేయము అన్నారు. జిల్లా పరిషత్ శాలుకు ఇంజనీర్ గారు ఇక్కడ ఉన్నారని విశాఖపట్టణంలో Engineering Officeకు వెడితే ఆయన విజయనగరంలో ఉంటారు అన్నారు. విజయనగరానికి వెళ్ళి కనుక్కుంటే యిది flood repair లో వస్తుంది. కాబట్టి మీరు ఏఊరు వెళ్ళాలి అన్నారు. పోయినటువంటి గ్రామంకాదు. సుక్షేత్రమైనది. ఒక పల్లెటూళ్ళో ఇసుక మేటవేస్తే 4 డిపార్టుమెంటులు ఎవరు ఏపనిచేయాలో తెలియకుండా ముందుకు వెనక్కు పోతున్నాయి అటువంటి వాటిల్లో కూడ P. W. D. సమన్వయపరచి సమితులకు యిచ్చే అధికారాలు, అక్కడఉండే ఉద్యోగస్థులకు వాళ్ళకు ఉన్నటువంటి హక్కులు యింతకన్న బాగా కేటాయింపు చేసినట్లయితే అక్కడ బాగా పనిచేసుకునేందుకు అవకాశం ఉన్నదని మనవి చేస్తున్నాను. పంచాయితీరాజ్యం సుస్థిరంగా ఉండాలని చెప్పే వాళ్ళల్లో నేను ఒకడిని. కానిప్పుడు ఉండేటటువంటి రాజ్యంకాదు అదివేరు. ఇప్పుడు ఉన్నది పంచాయితీ అనే instrumentతో హైదరాబాద్ రాజ్యం చేస్తున్న వ్యవహారం అది తప్పించేసి, పంచాయితీ ప్రజలు ఎన్నుకొన్న President కు వాళ్ళయొక్క కష్ట నిష్టూరాల బాధ్యత అప్పజెప్పి మనతో సంబంధంలేకుండా సమితులలో, జిల్లా పరిషత్ లలో legislative members ఎవరూ ఉండకుండా వారిని వదలిపెట్టినట్లయితే అందులోనుంచి బ్రహ్మాండమైన సస్యఫలంవచ్చి దేశమంతా కలకలలాడుతూ ఉంటుందని మనవిచేస్తున్నాను. నమస్కారం.

శ్రీ కాకాని వెంకటరత్నం (వుయ్యూరు) : అధ్యక్షా, ప్లానింగ్ మంత్రిగారు ప్రవేశపెట్టిన demand ను నేను బలపరుస్తున్నాను. ప్లానింగ్ మంత్రిగారు వారి demand ను ప్రతిపాదన చేస్తూ Manager పదవిని, జిల్లా పరిషత్ Assistant Secretaries ను తగ్గించాము అని చెప్పారు. చాల సంతోషం. కాని అంత మాత్రంతో చాలదు. కొన్ని కొన్ని చోట్ల బ్లాకులు హెచ్చుగా ఉన్నాయి, వాటిని తగ్గించాలనే proposal ఉన్నట్లు పత్రికద్వారా నిన్న వారి ఉపన్యాసం ద్వారా తెలిసినది. ఇప్పుడు ఉన్న బ్లాకులను ఆవిధంగానే ఉంచనైనా ఉంచాలి. లేదా ఆదాయం కలిసివస్తుంది. కొంత ఖర్చు తగ్గుతుంది అనుకుంటే నియోజక వర్గాలవారీగా చేస్తే మంచిది. అంతేగాని చిన్న చిన్నవి ఒకటో రెండో ఉద్యోగాలు తీసివేసినంత మాత్రాన ఆదాయం కొంత పొదుపు చేయడానికి అవకాశం ఉన్నదని అనుకోడానికి వీలులేదని మనవి చేస్తున్నాను. కృష్ణా జిల్లాలో 24 బ్లాకులు ఉన్నాయి. 15 బ్లాకులు అవు

తాయి, ఆదాయం హెచ్చుగా వస్తుంది. అక్కడ ప్రజలకు ఏదైన చేయడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయి. ఆవిధంగా చేసినా సంతోషమే అంతేగాని తాలూకాకు ఒకటివేస్తే ఏమీ ఉపయోగం లేదు. నియోజక వర్గాలవారిగా చేస్తే వాటివల్ల ఉపయోగం ఉంటుంది. నాకంటె ముందు మాట్లాడిన వెంగళరావుగారు జిల్లా పరిషత్ తగ్గించి వేయమని చెప్పారు. జిల్లా పరిషత్‌లు తగ్గించి దేనికి యివ్వాలి? జిల్లా పరిషత్‌కు ఉన్న బాధ్యతలన్నీ సమితులు తీసుకుంటాయా? ఆ విధముగా ఏర్పాటు చేసినట్లయితే సక్రమంగా ఎంతవరకు జరుగుతాయనేది చాల దీర్ఘంగా ఆలోచించాలి.

సమితులకు యీనాడు వారికి యిచ్చిన మైనరు యిరిగేషన్, రోడ్లు మొదలైన కార్యక్రమం నిర్వహించవలసినదిగా యిచ్చారు. అందులో రోడ్లుగూర్చి చూసినప్పుడు వాటికి ఏమాత్రం సంబంధంలేని రోడ్లను కూడా యిస్తున్నారు. ఈవిధానం వలన పనులు సకాలంలో సక్రమంగా జరగడానికి అవకాశ ముండదని మనవి జేస్తున్నాను. ఈ సందర్భంలో మరొక ముఖ్యవిషయం చెప్పవలసి వున్నది ప్రాథమిక విద్యావిధానం, మైనర్ యిరిగేషన్ మొదలైన కార్యక్రమాలు పంచాయితీ సమితులు నిర్వహిస్తు వుంటాయి. వాటిపై అజమాయిషీ చేయడానికి పరిషత్తులు వుండడం ఎంతయినా అవసరం. అంతగా కావలయుననుకుంటే సమితులును నియోజక వర్గాలవారిగా చేయండి, కొంతవరకు పొదుపు చేయడానికి వీలవుతుందని మనవి జేస్తున్నాను. తరువాత, ఖమ్మంమెట్టు జిల్లాలోని మధిర బ్లాకువారు విజయవాడ రావలయునంటే 75 మైళ్ళు చుట్టూ తిరిగిరావలసి వస్తున్నది. అట్లు గాకుండా ఆ దూరాన్ని 35 మైళ్ళకు తగ్గించి మధ్యలో ఒకరోడ్డు వేయవచ్చును. అక్కడక్కడ మధ్యలో వుండే వాగులు, చిన్న చిన్న నదులపై వంతెనలు ఏరాఎటుచేసి, రోడ్లువేస్తే యీ విధంగా చాలా దూరాన్ని తగ్గించి వేయవచ్చును. ఇటువంటి గ్రామాలవారు తమ పంటలను మార్కెటుకు తీసుకురావడానికి ఎన్నో యిబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నది మధిర బ్లాకులో డెల్టాగ్రామాలు కొన్ని వున్నాయి. అక్కడ పండే పంటలను మార్కెటుకు తీసుకు రావాలంటే బస్తాకు రెండేసి రూపాయిలు చొప్పున బాడుగ తీసుకుంటారు. గమనాగమన సౌకర్యాలు సరిగా లేకపోవడంవలన రైతులు యీ విధమైన యిబ్బందులను నష్టాలను ఎదుర్కొనవలసి వస్తున్నది. ప్రభుత్వం యీ విషయాన్ని వెంటనే దృష్టిలోకి తీసుకుని యీ సౌకర్యాలు కల్పించడానికి ప్రయత్నించవలసిందిగా కోరుతున్నాను.

పంచాయితీ ప్రెసిడెంట్సు సక్రమంగా పరిపాలన చేయక పోయినట్లయితే వారిపై చర్య తీసుకొనడానికి కలెక్టరుకు, డిప్యూటీ కలెక్టరుకు అధికారాన్ని యిచ్చారు. ఇది సక్రమంగా అమలు జరిగే విషయంలో ప్రజాశిక్షా శాఖామాత్యులు చాలా గట్టిగా వుండాలి. ఇందులో వారేమి మొహమాటం చూడకూడదు. గ్రామంలో వచ్చే ఆదాయాన్ని దుర్వినియోగం చేసినప్పుడుగాని, యితర పరిపాలనా వ్యవహారాలు సక్రమంగా నిర్వహించనప్పుడుగాని వారిపై తప్పక చర్యలు తీసుకోవాలి. ఈ విషయంలో

మంత్రిగారు చాలా దృఢంగా వుండాలి. దీనికి సంబంధించి అనేక ఉదాహరణలు యివ్వవచ్చును, పంచాయితీలకు పంచాయితీ ఆఫీసర్ గాని, డిప్యూటీ పంచాయితీ ఆఫీసరుగాని ఎవరు వెళ్ళినా అక్కడ ఎవరూ కనిపించరు. వారు వచ్చి హైదరాబాదులలో కూర్చుంటారు. ఇలా ఒకసారి గాదు, రెండుసార్లు కాదు. సంవత్సరాల తరబడి. అటువంటి కేసులు పట్టుకుంటే వారికి stay order ఇవ్వడం జరుగుతున్నది. ఇది మంచిది కాదు. ఇటువంటి వ్యవహారాలేవీ జరగకుండా కట్టుదిట్టంగా పరిపాలన జరిగేట్లు చూడవలసిందిగా ప్రణాళికాశాఖ మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

డా. ఎమ్. చెన్నారెడ్డి : వారు చాలా బాధపడుతూ చెబుతున్నారు. ఆ వివరాలేమిటో నాకు తెలియజేస్తే సమాధానం యివ్వడానికి వీలుంటుంది.

శ్రీ కాకాని వెంకటరత్నం : తప్పకుండా ఆ వివరాలు యిప్పుడే యిస్తాను. ఇక్కడ చెప్పడంకంటే మంత్రిగారి దృష్టికి ప్రత్యేకంగా తీసుకురావడం మంచిదనుకున్నాను. వారు అడుగుతున్నారు కాబట్టి తప్పక చెబుతాను, మల్లవల్లి నూజివీడు తాలూకా అనే గ్రామపంచాయితి వుంది. ఆ ప్రసిడెంటు అక్కడ పాస్ టాక్సు రు. 1279 లు, వెహికిలుటాక్సు రు. 868 లు, ఇతరంగా రు. 5,587 లు వసూలు చేయవలసి వుంది. కాని యింతవరకు ఒక్క రూపాయికూడా వసూలు చేయలేదు. పంచాయితి ఆఫీసర్ గాని డిప్యూటీ పంచాయితి ఆఫీసర్ ఎవరుగాని ఎప్పుడు వెళ్ళినా ప్రసిడెంటు వగైరాలు ఎవ్వరూ కనబడరు. సంవత్సరంనుండి నోటీసులు యిస్తున్నా అవి ఏమవుతున్నాయో తెలియదు. మొత్తంమీద ఆయన్ని రిమూవ్ చేశారు. ఇక్కడకు వచ్చి ఆయన మరొకరిద్వారా మంత్రిగారిని పట్టుకుంటే stay యిచ్చారు. అతనిపై చర్య తీసుకున్న తరువాత తిరిగి stay యివ్వడంలో వుద్దేశం ఏమిటి; వారు చేసిన తప్పులు ఏమిటో చూడడం పోయి యీవిధంగా చేయడంలో న్యాయమేమైనా వున్నదా, ఈ విషయాలన్నీ ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి (భోనగిరి) : అధ్యక్షా, ప్రణాళికా శాఖా మంత్రిగారు 5 కోట్ల 9 లక్షల 54 వేల రూపాయల మొత్తంతో డిమాండును శాసనసభ ఆమోదానికై ప్రవేశ పెట్టాడు. ఈ సమయములో పంచాయతీ రాజ్య నిర్వహణలో జరుగుతున్న కొన్ని లోపాలను ప్రభుత్వదృష్టికి ప్రత్యేకంగా ప్రణాళిక మంత్రిగారిదృష్టికి తీసుకురావలయు ననుకుంటున్నాను. రెండవ ప్రణాళిక పూర్తి అయింది. మనం మూడవ ప్రణాళికాంతానికి దేశాన్ని ఆహారం విషయంలో స్వయం పోషకం చేసుకోవాలని ప్రభుత్వం తన ఆశయంగా ప్రకటించింది. మొదటి ప్రణాళిక ముగిసింది. మన దేశం మాత్రం స్వయంపోషకం మాత్రం కాలేదు. రెండవ ప్రణాళికూడ ముగిసింది. మూడవ ప్రణాళికలో మూడు సంవత్సరాలు గడిచిపోవడంకూడ జరుగుతున్నది. కాని

ఇంతవరకు ఆ ఆశయం అట్లాగే వున్నది. స్వయం పోషకత్వాన్ని సాధిస్తామనే ఆస్కారంకూడ కనపడడం లేదు. ఈ ప్రణాళికాంతములోగా 301 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టవలయునని మన ప్రభుత్వం నిశ్చయించింది. అందులోనుండి 1961-62లో 48 కోట్ల 62 లక్షల రూపాయలు. 1962—63 లో 52 కోట్ల 54 లక్షల రూపాయలు 1963—64 లో 55 కోట్ల 27 లక్షలు ఖర్చుపెట్టడం జరిగింది. రాబోయే రెండు సంవత్సరాల్లో 73 కోట్ల 76 లక్షల రూపాయలు ఖర్చుపెట్టవలసి వుంది. దీనిని ఏ విధంగా ఖర్చు పెడతారో మాత్రం తెలియడంలేదు గత సంవత్సరం శిస్తులు పెంచినప్పుడు అనేకవేలమంది మన శాసనసభ ఆవరణలోకి రావడం, అసభలో ముఖ్యమంత్రి గారు మన ప్రణాళికా కార్యక్రమాలు కుంటుపడకుండా చేసే నిమిత్తం యీ పన్నులు వేయవలసి వచ్చిందని చెప్పడం జరిగింది. దీనివలన ఆ రెండుకోట్ల రూపాయలు అదనంగా వస్తుంది. అంతేగాక యీ సంవత్సరం ఎలక్ట్రిసిటీ బోర్డునుండి కూడా కొంత అప్పు తీసుకొనడం జరుగుతున్నది. కాని ఆమేరకు విద్యుచ్ఛక్తి, పరిశ్రమలు మొదలైన వాటిపై ఖర్చుమాత్రం పెట్టలేదు. ఇది చాలా విచారకరమైన విషయమని మనవి జేస్తున్నాను.

ఈ వివరణతో కూడిన నివేదికలో గ్రామరక్షక దళాలకు సంబంధించివుంది. నేను జిల్లాలకు వెళ్ళి జిల్లా పరిషత్తు అధ్యక్షులతో, తక్కినవారితో మాట్లాడిన తరువాత గ్రామరక్షణ దళాలు జయప్రదంగా నడవగలవని ఆశిస్తున్నానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని మానవ శక్తిసంపదను సద్వినియోగపరచి, గ్రామరక్షక దళాల నేర్పరచి, ఇంకా అధికాహారోత్పత్తి గావించుటకు, దేశంతో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితులను జయప్రదంగా ఎదుర్కొడానికి గిఫ్ట్ బుక్ అని ఒక స్కీము తయారు చేసింది. అది కొంతవరకు బాగుంది. రాష్ట్రప్రభుత్వం దానిని అమలు పెట్టినట్లయితే కమ్యూనిస్టుపార్టీ అన్నివిధాలా సహకరిస్తుందని మాపార్టీ ప్రతినిధులు ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్ళి మెమోరాండం కూడ యిచ్చారు. ఈ స్కీమును మన రాష్ట్రప్రభుత్వం తలకిందులుచేసి, తమ పార్టీ ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుందని నేను గంటాపథంగా చెప్పగలుగుతాను. కేంద్రప్రభుత్వ స్కీములో పంచాయతి సమితుల లెవెల్‌లో గ్రామాలలో గ్రామ పంచాయతీ లెవల్‌లో అత్యయిక కమిటీలు ఏర్పాటు చేయాలని వాటికి గ్రామపంచాయతీ అధ్యక్షులు,—సర్పంచిలు—అధ్యక్షులుగా వుండాలని వుంది. రాష్ట్రప్రభుత్వం తమకు యిష్టం వచ్చినట్లుగా మార్చి అన్‌సూటబుల్ అనే పదాలు పెట్టి పంపారు. ఈప్రభుత్వం పంపించిన స్కీము అయినా జిల్లా పరిషత్తులు, సమితులు సక్రమంగా అమలులో పెట్టడంలేదు. అన్‌సూటబుల్ అని సర్పంచివుంటే తగ్గించాలంటున్నారు. నల్లగొండజిల్లాలో 300—400 పంచాయతి కమిటీలున్నాయి. ఖమ్మం జిల్లాలో 200—300 పంచాయతి కమిటీలున్నాయి. ఆంధ్రలో 2, 3 వేల పంచాయతీలుంటే—ఒకొక్క కమిటీలో 6—0 మంది వుంటారు—వేలకువేల సంఖ్యలోవున్న పంచాయతి మెంబర్లను ఎమర్జన్సీ కమిటీలో సభ్యులుగా వేయలేదు. ముఖ్యమంత్రి

గారు, ప్లానింగు మంత్రిగారు సంకుచితవిధానం కాకుండా, విశాల దృక్పథంతో ప్రభుత్వ పనులు సక్రమంగా నిర్వహించుటకు కేంద్ర ప్రభుత్వపు స్కీమును కాబినెట్ లెవెల్‌లో ఆలోచించి అమలు చేయడానికి పూనుకుంటారని, ఆ పరిస్థితులలోనే మా సహకారం అన్నివిధాలా వుంటుందని మరొకసారి మనవి చేస్తున్నాను. చిన్న నీటివనర్ల గురించి మంత్రిగారు చెప్పారు. ప్రతిగ్రామంలో కొన్నివందల కుంటలు, చెరువులు వున్నాయి. నల్లగొండజిల్లాలో 800 చెరువులు, కుంటలు వున్నాయి. వాటిని జిల్లాపరిషత్తుకు అప్పగించవద్దు నేననడం లేదు, కాని వారిదగ్గర కావలసినంత స్టాఫ్ లేదు. వారికి కావలసిన మొత్తాలు యివ్వడంలేదు. మూడు సంవత్సరాలనుంచి గండ్లు పడిపోయి రిపేర్సు లేకుండా వున్నాయి. భువనగిరి తాలూకాలో ఒకచెరువు వుంది. దానికి సంబంధించి కార్యాయి—ఆ గ్రామంలో ఇద్దరు ఎం. ఎల్. ఎలు, ఒక ఎం. ఎల్. సి. వుంటారు. జె. వి. నరసింగరావుగారు మంత్రిగా వున్నప్పటినుంచి ప్రయత్నం చేసినప్పటికీ ఆ విషయంలో జిల్లా పరిషత్తు మాకు సంబంధం లేదంటుంది. రెవిన్యూ డిపార్టుమెంటుకు వ్రాయడం, వారు సమితికి వ్రాయడం—ఇట్లా వ్రాతలతోనే 6 సంవత్సరాలనుంచి పెండింగులో వుంది. ఇటువంటి ఉదాహరణలు అనేకం ఇవ్వగలను. పి. డబ్లు. డి. లో స్టాఫ్ వుంది. జిల్లా పరిషత్తుల దగ్గర స్టాఫ్ లేదు. ఆ స్టాపును యిటు మరలిస్తే బాగుంటుంది. అట్లాచేస్తే బాగుంటుంది కాని జిల్లా పరిత్తులకు యీ కార్యక్రమం యిచ్చాంకదా యని సంతృప్తి వెల్లడిస్తే ప్రయోజనం లేదు. రెండవ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయినప్పటికీ కూడ మంచినీటి సరఫరా అన్ని గ్రామాలకు జరగలేదు. ఈ తృతీయ పంచవర్ష ప్రణాళిక అంతానికి చేస్తామని అన్నారు. చాల సంతోషము. ప్లానింగు మంత్రిగారు నల్లగొండజిల్లా పరిషత్తు సమావేశంలో ప్రత్యేకంగా జిల్లాపరిషత్తు అధికారులకు, కలెక్టర్లకు గట్టిగా చెప్పారు. ప్లాను పంపించండి, పంపితే ప్రభుత్వం కేటాయిస్తుంది అని చెప్పారు. ఆగ్రామంలో 4 బావులుండే సంకుచితదృష్టితో అలేరు సమితి అధ్యక్షుడు, బి. డి. ఒ. కలిసి వాటిని కట్టేశారు. ఒక్క బావి విషయం కూడ పంపలేదు. జిల్లాపరిషత్తులో కలెక్టరు రెండుబావులు అదనంగా చేరవలసింది అన్నారు. ప్రభుత్వస్కీము బాగుంది, కాని దానిని అమలు చేయడానికి ప్లానింగు మంత్రిగారు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని, తృతీయ పంచవర్ష ప్రణాళికలో అయినా త్రాగడానికి మంచినీళ్ళ ఏర్పాటు చేయగలిగితే చేయెత్తి దణ్ణంపెట్టే మానవలోకం కూడ వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. వెంకటేశ్వర్లు (జగ్గయ్యపేట) : అధ్యక్షా, మన ప్రణాళికా మంత్రి గారు ప్రవేశపెట్టిన పద్దును హృదయ పూర్వకంగా బలపరుస్తున్నారు. షెడ్యూల్డు కైబ్స్ వంద మంది వున్న గ్రామాలలో నుంచి ఒకరిని ఎన్నుకొనుటకు పంచాయతీ ఎన్నికలలోను, పంచాయతీ సమితి ఎన్నికలలోను, జిల్లా పరిషత్లు ఎన్నికలలోను ఒక సీటు రిజర్వు చేయవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుచున్నాము, వ్యవసాయం

అభివృద్ధి చెందాలంటే ముఖ్యంగా సబ్సిడీ బావుల అవసరం వుంది. మెట్ట తాలూకాలకు ఎక్కువగా సబ్సిడీ బావులు యివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుచున్నాను. నందిగామ తాలూకాలోను, నా నియోజకవర్గమైన జగ్గయ్యపేట తాలూకాలోను మెట్ట ప్రాంత మెక్కువగా నున్నది. అక్కడ సబ్సిడీ బావులిస్తే రైతులు ఎక్కువగా పండించగలుగు తారు కాబట్టి ఎక్కువగా యిప్పించవలసిందిగా కోరుచున్నాము. షెడ్యూల్డు ట్రయిబ్స్ వారు, హరిజనులు ఏ గ్రామంలో అయినా ఒకటిన్నర నుంచి 5 ఎకరముల వరకు భూమి గలవారుంటారు. వారికి ఒకటిన్నర ఎకరం భూమి వున్నా కూడ ఒక సబ్సిడీ బావి యిచ్చినట్లయితే మొక్క జొన్న, గోంగూర, వంకాయ పైరులు వేసుకొని సంవత్స రానికి 600 రూపాయల వరకు ఆదాయం పొందడానికి అవకాశం వుంటుంది. అందు వల్ల ఒకటిన్నర ఎకరంవున్నప్పటికీ, హరిజనులకు, ట్రయిబ్స్‌కు తప్పకుండా సబ్సిడీ బావి యిప్పించవలసిందిగా కోరుచున్నాను. హరిజనులకు, షెడ్యూల్డు ట్రయిబ్స్‌కు ప్రత్యే కంగా కేటాయించి, సబ్సిడీ బావులిచ్చే పద్ధతి లేదు. నందిగామ తాలూకాలో నాలుగు పంచాయతీ సమితులున్నాయి. వాటిలో హరిజనులకుగాని, షెడ్యూల్డు ట్రయిబ్స్ వారికిగాని ఒక్కటైనా యిచ్చిన పాపాన పోలేదు. దీనిని గ్రహించవల సిందిగా కోరుచున్నాను. ఈక్వలైజేషన్ గ్రాంటు క్రింద షెడ్యూల్డు కులాల కెగలకు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వ నిధులు వున్నవి. మొదటి రెండు పంచవర్ష ప్రణాళికలు పూర్తి అయినప్పటికీ అందులో సగం మంచినీటి వనర్లకు ఉపయోగించాలని ప్రభుత్వం తలపెట్టినట్లు తోస్తున్నది. షెడ్యూల్డు కులాలకు సాంఘిక సంక్షేమ నిధికి ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆదివాసి అభివృద్ధికి రాష్ట్రంలో 6 బ్లాకులలో చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ఆదివాసి అభివృద్ధి బ్లాకులు రెండు ఒకటి విశాఖ పట్టణంలోని చింతపల్లిలోను, మరొకటి శ్రీకాకుళం జిల్లా లోని భద్రగిరిలోను అమలు చేయడానికి తీసుకోబడ్డాయని తెలిపారు. అందుకు వారికి నా హృదయ పూర్వక నమస్కారములు అర్పిస్తున్నాము. ఇంకొక బ్లాకు కుకూడ ఏర్పాటు చేశారు. మిగతా 3 బ్లాకులను కూడ ఆదివాసి అభివృద్ధి బ్లాకులుగా నిర్ణయించాలని కోరుతున్నాను. నా జగ్గయ్యపేట నియోజకవర్గంలో కనగపాడు నుంచి బొప్పాయిగూడెం మీదుగా ఒక రోడ్డు వేస్తే ఆ చుట్టుపట్ల గ్రామాలకు మంచి సౌకర్యంగా వుంటుంది కాబట్టి అది వేయించాలని కోరుతున్నాను. వర్షాకాలం 5, 6 మాసాలు బురదగా వుంటుంది కాబట్టి ప్రయాణీకులు నడవడానికి, బళ్లు నడవడానికి యిబ్బందిగా వుంటోంది. ఆ గ్రామానికి తిరుపతమ్మ నది అని ఉంది. అది ప్రయా ణీకుల రాకపోకల సౌకర్యం నిధి. కనకంచివల్లె నుంచి లింగాల ఆది బోనకల్లు రైలుస్టేషనుకు దగ్గరగా వుంటుంది కాబట్టి పంచాయతీ సమితి ద్వారాగాని, ప్రభుత్వం గాని, తప్పకుండా రోడ్డు వేయించవలసిందని కోరుతున్నాను.

మధిర నుంచి చామిరెడ్డిపల్లె మీదుగా కంచర్ల వెళ్ళడానికి రోడ్డు వేస్తే మధిర నుంచి విజయవాడ వెళ్లాలంటే all round తిరుగవలసిన బాధ తప్పుతుంది.

30 మైళ్లు విజయవాడ వెళ్ళడానికి అనుకూలంగా ఉంటుంది. ఈ రోడ్డు కూడా పూర్తి చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ విరమిస్తున్నాను.

సూచనలు. అందులో మిగిలిన సిబ్బంది అంతాకూడా ద్విగుణీకృతంగా ఎక్కువ కష్టంతో plan ను అమలు జరిపేదానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంటుంది. అదే రకంగా సైన్యంలో ఉండేవారు కష్టపడి పనిచేయవలసి యుంటుంది. వ్యవసాయదారులు కార్మికులు అందరుకూడా ఎక్కువ కష్టంతో, ద్విగుణీకృతంగా దేశంకొరకు పాటుపడ వలసియుంటుంది. అదేరకంగా, ఖర్చు తగ్గించుకొని production ఎక్కువ చేసుకునే చానికి, ఇంకా ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టితే మంచిది. ఈ నిర్ణయం ప్రభుత్వము తీసుకోవడం చాలా ఉచితమైన విషయమని నేను దీనిని సమర్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి. రామచంద్రరావు (మేడ్చల్): అధ్యక్షా, మనదేశం స్వరాజ్యం. తరువాత ప్రజాతంత్రం ఆ తరువాత వికేంద్రీకరణం, ఒక ఘట్టం తరువాత ఇంకొక ఘట్టములోకి రావడం, ఇప్పుడు మూడవ దాని దగ్గరకువచ్చి నిలిచి ఉన్నాము. ఈ వికేంద్రీకరణ చాలా మంచి అత్యం. మనదేశం దీనిని సాధించే ధృడ సంకల్పముతో ఉన్నది అంటే నిజంగా మన దేశంయొక్క చర్య ప్రశంసనీయము అయినది. ప్రపంచంలో democracyని అనుసరిస్తున్న పెద్దపెద్ద దేశాలు ఉన్నాయి. ప్రథమంగా, ఇంచుమించుగా పూర్తి democraticగా పరిగణింప బడేటటువంటి Englandలో కూడా ఈ వికేంద్రీకరణ సిద్ధాంతం—దానిని decentralisation అనండి, లేక ఏ పేరైనా పెట్టండి, పంచాయితీ రాజ్ అని నామకరణం చేయండి—వారు ఇంతవరకు గ్రామ levelలో decentralisation చేయలేదు. అక్కడ Counties, Municipal Buronghs ఉన్నాయి. కాని గ్రామ స్థాయిలో ఇలాంటి self-governing unit మాత్రం వాళ్ళు ఇంతవరకు చేసుకొలేదు. ఈ experiment వాళ్ళు చేయలేదు. అట్లాగే ప్రాచీన democracy అయిన Franceలో Communes ఉన్నాయి కాని గ్రామ స్థాయిలో ఈ పంచాయితీ రాజ్ unitగా ఉండే పంచాయితీ కమిటీగాని ఇంకొకటిగాని అక్కడ లేదు. Self-governing unit అక్కడ లేదు. జర్మనీకూడా ఈ సిద్ధాంతం ఇంతవరకు పాటించలేదు, సాధారణంగా జర్మనీ ప్రజలు Fascist సిద్ధాంతానికి అనుయాయులుగా ఉంటారు. కాబట్టి ఈ సిద్ధాంతాన్ని అనువర్తించలేదు. సాధారణంగా U. S. S. R. ఉదాహారణ మన కమ్యూనిస్టు సోదరులు ఇస్తూ ఉంటారు. అక్కడ Republics ఉన్నాయి. Soviet Republics కాని గ్రామ స్థాయిలో ఇదివరకు political democracy అనేది అక్కడ ప్రాకినట్లు ఏమీ కన్పడదు. ఇదిచూస్తూ ఉంటే, నాకు ఎట్లాగ అనిపిస్తుందంటే దేవతలు కూడ నడచేందుకు పంచేపెంచే మార్గాన మనం పోతున్నామా అని అనిపిస్తున్నది. కాని మనదేశం ఎందుకు అనుసరించింది. దానికి కారణాలు లేకపోలేదు. ఈ పంచాయితీ రాజ్ అనేది, కనీవం మన దేశానికి కొత్త పద్ధతికాదు మన ప్రాచీన చరిత్ర చూచినట్లయితే స్పష్టమవుతుంది. కేవలం గ్రామ పంచాయితీలు లేక జాతి పంచాయితీలుకూడా

మన దేశంలో ఉండేవి. ఈ పంచాయితీ అనే పద్ధతికి మనం అలవాటు పడినాము. మన దేశములో ఇవి ప్రాచీన పద్ధతి. కాబట్టి ఆ ప్రాచీన పద్ధతిని మన ప్రభుత్వము అమలులో పెట్టుతున్నదనే విశ్వాసంతో మన ప్రజానీకం అంతా దీనిని ఒప్పుకొన్నారు. కాని ఒక మాట మాత్రం చెప్పవలసియుంటుంది. పంచాయతీ రాజ్ ఒకప్పుడు మన దేశములో ఉండినట్లు, దీనితోపాటు ఇంకొక పద్ధతికూడా అమలులో ఉండేది కాబట్టి అది విజయవంతముగా కొనసాగించబడింది. కాని ఇప్పుడు దీనికితగిన companion లేదు. చెన్నారెడ్డిగారు ఉత్సాహవంతులు, చేస్తాము అనే పట్టుదల వారికి చాలా ఉన్నది. పంచాయితీ రాజ్యంలో వారికి గొప్పవిశ్వాసం ఉన్నది. అందుకే వారు ఆ portfolio. తీసుకొని దానిని సక్రమంగా నిర్వహిస్తున్నారని అందరు అనుకొనడం జరుగుతున్నది. కాబట్టి వారికి నేను ఒకమాట మాత్రం మనవిచేస్తున్నాను, అది చాలా rdiical మన చెన్నారెడ్డిగారు ఈ decentralisation గురించి ఇది చాలా revolutionary అని అన్నారు. కాని అంతకంటే revolutionary సిద్ధాంతాన్ని నేను చెప్పదలచుకొన్నాను. అది మన దేశములో అమలులో ఉండినది. అప్పుడే పంచాయితీ రాజ్ విజయవంతముగా కొనసాగించబడింది. అది వర్ణాశ్రమ ధర్మం. Decentralisation తోపాటు ఈ పంచాయితీ రాజ్‌తోపాటు, వర్ణాశ్రమ ధర్మంకూడా తెచ్చినట్లయితే పంచాయితీ రాజ్ విజయవంతంగా కొనసాగించబడుతుంది లేకపోతే ఇది పంచాయితీరాజ్ కాక పంచాయితీల రాజ్యం అనిపించుకొంటుందేమో అనేభయం మాత్రం నాకు ఉన్నది.

పంచాయితీ సమితి, జిల్లా పరిషత్‌లో ఉన్న అధ్యక్షులు, సదస్యులుచేసే కార్యక్రమం పైనుండి వస్తుంది. వారు నిర్ణయంచేసేది ఏమీలేదు. ప్లాన్స్ ఇక్కడ గవర్నమెంట్ వద్ద తయారై అక్కడకు వస్తాయి. వారు ఫార్మల్‌గా చర్చించి వాటిని అమలు జరపటంతప్ప, ప్లాన్స్ సమితి లెవెల్‌లో, పరిషత్ లెవెల్‌లో తయారు చేయటమన్నది లేదు. వికేంద్రీకరణ సిద్ధాంతం మనం ఒప్పుకొని, పైనుండి ప్లాన్స్ జిల్లాపరిషత్, సమితులకు వస్తున్నాయంటే అది చాలా అసహ్యకరంగా ఉంటుంది. నామటుకు నాకు ఇట్లాగే జరగటం మంచిదనిపిస్తున్నది. ఇట్లా ఒకదానికొకటి కాంట్రడిక్టరీగా మాట్లాడుతున్నాడేమని గౌరవ సభ్యులు అనుకోవచ్చును. పంచాయితీ రాజ్య సిద్ధాంతంతోపాటు వర్ణాశ్రమ ధర్మంకూడా ఉంది, క్రిందినుండి ప్లాన్స్ తయారైతే బాగుంటుంది. పంచాయితీ సభ్యులకు క్వాలిఫికేషన్స్ లేవు. శాసనసభ్యులకు ఏమి క్వాలిఫికేషన్స్ ఉన్నాయన వచ్చును. పంచాయితీలకు ఎగ్జిక్యూటివ్ అథారిటీ ఉంది. శాసనసభ్యులకు శాసన నిర్మాణాధికారం తప్ప, ఎగ్జిక్యూటివ్ అథారిటీ లేదు. ఎగ్జిక్యూటివ్ వర్క్ చేయటానికి నియుక్తులైనవారికి కేరక్టర్ లేకపోతే, ఆ వర్క్ విజయవంతం అవుతుందనే విశ్వాసం నాకులేదు. నేను ఒక సంగతి చెబుతాను. ఒక వ్యక్తిని విమర్శించాలనే దృష్టితోగాని, ఆ వ్యక్తిపై చర్య తీసుకొంటారా, లేదా, అనే దృష్టితోగాని నేను

చెప్పటం లేదు. మేడిచర్ల సమితి ప్రెసిడెంటు ఉన్నారు. అక్కడ సమితి ఎలక్షన్స్ వచ్చినపుడు ఒక తగాదా వచ్చింది. "ఈయన ఒక విలేజ్ ఆఫీషియల్. విలేజ్ ఆఫీషియల్ ఎలక్షన్‌లో నిలబడటానికి వీలులేదు; అది అతనికి సాంప్రదాయసిద్ధంగా వచ్చిన పోస్టు అయినా, ఆయన ట్రాన్స్‌ఫర్ పిటీషన్ అప్లయిచేశారు. ట్రాన్స్‌ఫర్ అవటానికి ఒక ప్రొసీజర్ ఉంది. అది అనుసరించబడి ట్రాన్స్‌ఫర్ జరిగిందో, లేదో కూడ తెలియకుండానే—అతడు సమితి అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడు. విలేజి ఆఫీషియల్స్ పదవి ట్రాన్స్‌ఫర్ కాకూడదని సుప్రీమ్‌కోర్టు ఆర్డర్ ఉంది. కాని అతడు సమితి అధ్యక్షుడుగా కంటిన్యూ అవుతున్నాడంటే—ఎక్కడ కేరక్టర్ ఉంది? దీనిని గురించి చెన్నారెడ్డిగారు ఎంక్వయిరీ చేయాలి. ఆ సమితి అధ్యక్షుడు సర్ పంచ్‌గా ఉన్న గ్రామానికి హైదరాబాదు జిల్లా ఆర్. డి. ఓ. గారు ఎంక్వయిరీ కొరకు వెళ్ళారు. హరిజనులు తమ హౌసింగ్ కొరకు లోన్ అడిగినట్లు, ఆ లోన్ డ్రా చేసినట్లు తెలుస్తున్నది కాని అది హరిజనులకు ముట్టలేదు. పంచాయితీ రాజ్యంలో సమితి ప్రెసిడెంట్స్ ఇట్లా ఉంటే, మన పంచాయితీ రాజ్యం ఎట్లా చక్కబడుతుంది? ఇది ఒక నిదర్శనంగా చెప్పారు. దీనిని గురించి మంత్రిగారు ఎంక్వయిరీ చేస్తారా, లేదా అన్నది కూడ నేను ఆలోచించటం లేదు. పంచాయితీ రాజ్యంలో ఇటువంటి లోట్లు జరగకుండా తగిన కట్టుదిట్టాలు చేయాలని యీ శాఖ నిర్వహిస్తున్న చెన్నారెడ్డిగారికి నేను మనవి చేస్తున్నాను. పంచాయితీ రాజ్యంలో అధికారుల, అనధికారుల మధ్య సంబంధ బాంధవ్యాలు ఎట్లా ఉండాలనే విషయం ఇంతవరకు మన ఆఫీషియల్స్ తెలుసుకున్నట్లు కనబడదు; నాన్ ఆఫీషియల్స్ తెలుసుకొన్నట్లు కనబడదు. అనధికారులు వచ్చి తమమీద అధికారం చెలాయిస్తున్నారని అధికారులు అనుకొంటున్నారు. వారు చేస్తున్న కార్యక్రమానికి తోడ్పడటానికి వచ్చామని అనధికారులు తెలియజెప్పాలి. అధికారుల అనధికారుల మధ్య కో—ఆపరేషన్ ఉండాలి. ఇందుకు సెమినార్స్ జరుగుతూ ఉండాలి. సభలు, సమావేశాలు జరుగుతూ ఉండాలి. ఇంకుకు కొంతమంది అనధికారులే ఒప్పుకోరేమో అనిపిస్తుంది. డిఫెన్స్‌కు సంబంధించి హైదరాబాద్ జిల్లాలో పబ్లిక్ మీటింగ్ పెట్టి, చైనా దురాక్రమణ గురించి, ప్రజలు రక్షణనిధి ఇవ్వవలసిన అవశ్యకత గురించి తెలియపర్చుదామని చెబితే, కొంతమంది నాన్ ఆఫీషియల్స్ యీ మీటింగ్ అవసరంలేదని తెలియజేశారు. పంచాయితీ సమితి ప్రెసిడెంట్స్, వాటి సభ్యుల మధ్య కో—ఆపరేషన్ అవసరము. పంచాయితీ సమితిలోని డిఫెన్స్ కమిటీలో ఆ నియోజకవర్గం శాసనసభ్యుడు యొక్క సలహా తీసుకోవలసిన అవసరంలేకుండానే, పంచాయితీ సమితి అధ్యక్షుడు ఉంటేచాలు, మనపని మనం నిర్వహించుకోవచ్చునని చెబుతున్నారు. ఇది చాలా సీరియస్ ఆరోపణ. ఇది విచారించాలి. పంచాయితీ పరిపాలనలో మన ప్రాచీన సంస్కృతి ఉన్నదిగనుక ప్రజలు పంచాయితీ రాజ్యాన్ని ఒప్పుకొన్నారు. ఇప్పుడు పంచాయితీ రాజ్యంలో ఆ సంస్కృతికి తావులేకుండా, కేవలం స్వార్థానికి ఎక్కువ తావు ఉండటంవల్ల, పంచాయితీరాజ్య ప్రాణంపై విశ్వాసం ప్రజలకు తేకుండా పోతున్నదని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ పి. బాపయ్య (తిరువూరు) : ప్రణాళిక పంచాయితీరాజ్య శాఖామాత్యులు ప్రవేశ పెట్టిన డిమాండ్‌ను నేను బలపరుస్తున్నాను. ఈ సమాజ వికాసకార్యక్రమాలు 10 సంవత్సరాలనుండి జరుగుతున్నవి. మనం పంచాయితీ రాజ్యం ఏర్పాటుచేసుకొని మూడు సంవత్సరాలైంది. అన్ని రాష్ట్రాలకంటే ముందు మనం పంచాయితీ రాజ్యాన్ని ఏర్పాటు చేసుకొన్నాము. పంచాయితీ రాజ్యంవల్ల గ్రామాలకు ఎన్నోలాభాలు కలుగుతున్నవి. పంచాయితీ రాజ్యం కేవలం గ్రామాలకు సంబంధించింది. గ్రామాలకు సంబంధించిన అన్ని శాఖలతో యీ ప్రణాళికశాఖకు సంబంధం ఉన్నది. పంచాయితీరాజ్యంలో మొట్టమొదట పంచాయితీలు ప్రజలచేత ఎన్నుకొనబడతాయి. పంచాయితీ అధ్యక్షులచే పంచాయితీ సమితులు ఏర్పడతాయి. సమితి అధ్యక్షులచే జిల్లాపరిషత్‌లు ఏర్పడతాయి. గ్రామ పంచాయితీ రాజ్యంవలన ఇదివరకటి గ్రామాల పరిస్థితికి, ఇప్పటి గ్రామాల పరిస్థితికి చాలాభేదం ఉన్నది. చాలా ఉత్సాహంగా పంచాయితీలు పనిచేస్తున్నవి. ప్రైయిజ్ కాంపిటీషన్స్, మేచింగ్ గ్రాంట్స్ పెట్టిన తర్వాత ప్రతి పంచాయితీ తాము కూడ బాగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ప్రైయిజెస్ పొందాలనే ఉత్సాహంతో అనేక రకాలు అభివృద్ధి కార్యక్రమాలు జరుపుతున్నది. అంతే కాదు. ప్రాథమిక విద్య పంచాయతీ సమితులకు అప్పజెప్పాఎరు. అప్పజెప్పినప్పటినుంచి గ్రామాలలో ఉండే ప్రాథమిక పాఠశాలలు యిదివరకు కంటె బాగా పని చేస్తున్నాయనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఆ గ్రామంలో పంచాయతీ అధ్యక్షులు పంచాయతీ సభ్యులకు కొంత బాధ్యత ఉన్నది పాఠశాలల మీద కాబట్టి అవి ఉత్సాహంగా పని చేస్తున్నాయి. అదే విధంగా అనేక విషయాలలో పంచాయతీలు చాల అభివృద్ధికరంగా పని చేస్తున్నాయి. ఎన్నికలలో పంచాయతీలకు విద్య రానటువంటివారు, నిరానీ దారులు కూడ అధ్యక్షులుగా రావడానికి అవకాశం ఉన్నది. ఇది democracy ప్రజలు తమ యొక్క గౌరవానికి పాత్రుడైనటువంటి వారిని, గ్రామానికి మేలు చేస్తాడు అనుకొన్న వారిని విద్య లేకపోయినప్పటికి న్యాయకత్వం వహించి సక్రమంగా పరిపాలన సడుపుతాడు అనుకొన్న వారిని ఎన్నుకోవడం సహజం. పంచాయతీలలో లెక్కలు వగైరాలు చాల ఉన్నాయి. వాటిని సరిగా యుంచడంలో కొంత లోపం కనబడుచున్నది. ఈ లోపం తీర్చడానికి ప్రభుత్వం వారు ఏదో ఒక ఏర్పాటు చేయాలి. చిన్న చిన్న పంచాయతీలు గ్రూప్ పంచాయతీలు చేసి ఈ లెక్కలు వగైరా చూడడానికి ఒక ఉద్యోగస్థుని ఏర్పాటు చేసి, సౌకర్యం కలుగజేయకపోతే చదువులేనటువంటివారు పంచాయతీలకు అధ్యక్షులుగా వచ్చిన కారణం చేత జరిగే లోపాల వలన వారు ఎన్నో చిక్కులకు లోనవుతున్నారు. ఈ మధ్య Chamber of Panchayats ఏర్పాటు చేశారు. చాల సంతోషమైన విషయం. మనం పంచాయతీలను అభివృద్ధి చేయాలి. జిల్లా పంచాయతీ సంఘాలు పెట్టారు.. అవి చాలడం లేదు. కాబట్టి బాగా పని చేసేటటువంటి

State Chamber ఉండడంవల్ల పంచాయతీలు ఏ విధంగా పని చేయాలి అనేది అప్పుడప్పుడు సమావేశాలు ఏర్పాటు చేసుకొని చర్చించుకోడానికి వీలు ఉంటుంది. Monthly పత్రిక ఒకటి పెడతారు అన్నారు. ఈ పత్రికలలో పంచాయతీలన్నిటిలో ఎక్కడ ఏమి పనులు జరుగుతున్నవి ఏమి లోపములు జరుగుతున్నవి. ఇకముందు, భవిష్యత్తులో పంచాయతీలు ఏ విధంగా ఉండాలి, మొదలైన విషయాలన్నీ పత్రికలో చర్చించడం ఆ పత్రిక ప్రతి పంచాయతీకి వస్తూ ఉంటే కొన్ని రోజులు అయ్యేటప్పటికి పంచాయతీలు యింకా అభివృద్ధి అవుతాయి. భవిష్యత్తులో అభివృద్ధి కనబరిచే State Chamber ను ఏర్పాటు చేసినందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. దానివల్ల ముందు ముందు ఎక్కువ లాభం కనబడుతుందని ఆశిస్తున్నాను. Minor Irrigation పంచాయతీ సమితులకు యిచ్చారు. 30, 40 గ్రామాలు పంచాయతీ సమితిలో ఉంటాయి. చెరువులు తెగిపోతే వెంటనే బాగు చేసుకోవడం, కట్టలు అభివృద్ధి చేసుకోవడం, నీరును ఉపయోగించుకోవడం కొరకు చిన్న చిన్న వనరులను ఏర్పాటు చేసుకోవడం యిటువంటి చిన్న పనులు గ్రామాలలో వారికే తెలిసి ఉంటాయి. కాబట్టి వెంటనే repair చేయించుకోడానికి అవకాశం ఉంటుంది. శ్రీ వెంగళరావుగారు మొదలైనవారు ఆ కార్యక్రమం పంచాయతీ సమితులకు యిచ్చారు గాని సరైన staff లేకపోవడం చేత, P. W. D. వారి మీద ఆధార పడడం చేత ఈ పనులలో జాప్యం జరగడానికి అవకాశం ఉన్నది. కనుక దీనికి ప్రత్యేకమైన staff ను ఏర్పాటు చేస్తే ఈ పనులన్నీ చురుకుగా జరగడానికి అవకాశం ఉంటుంది. రహదారులు కూడ పంచాయతీ సమితులకు యిచ్చారు. చిన్న చిన్న approach roads వంటివి పంచాయితీ సమితులు చేసుకోడానికి అవకాశం ఉన్నది. ఇదివరకు జిల్లా బోర్డ్సుకు ఉండే 20, 30 మైళ్ళ పెద్ద పెద్ద రహదారులన్నీ ఈ రోజున పంచాయితీ సమితులకు యిచ్చారు. పంచాయతీలకు వచ్చే general funds లో నుంచి R T. C. బస్సులు తిరుగుతూ ఉండే పెద్ద పెద్ద రహదారులన్నీ పంచాయితీ సమితులు repair చేయాలంటే సాధ్యమవుతుందా ? సాధ్యం కాదు. పంచాయితీ సమితులకు యిచ్చిన పెద్ద రోడ్లన్నీ bad condition లోనే యుంటున్నవి వారు repair చేయించలేక పోతున్నారు. వారి ఆదాయము మేస్త్రీలకు చాని మీద పని చేసే వాళ్ళకు మాత్రమే సరిపోతుంది. అదనంగా ఖర్చు పెట్టడానికి అవకాశం లేదు. ఇటువంటి రోడ్లన్న Highways వారు తీసుకోవాలి. పెద్ద రోడ్లు అన్ని పంచాయితీ సమితుల నుంచి తొలగించి Highways వారు తీసుకొనే టట్లుగా మంత్రిగారు ప్రయత్నించాలని కోరుతున్నాను. Blocks తగ్గించాలి అని చెప్పారు. బ్లాక్స్ తగ్గించాలని చాల మందికి అభిప్రాయం ఉన్నది. ఒక విషయం మంత్రిగారికి మనవి చేస్తున్నాను. కొన్ని సమితులలో నిబ్బంది quarters, offices లేవు. క్రొత్తగా Offices కట్టబోతున్నారు. ఏ సమితి తగ్గిస్తారు, ఏ సమితిని ఏ సమితిలో amalgamate చేస్తారో యివన్నీ ఆలోచించి క్రొత్త నిర్మాణం

చేయబోయే సమితి ఆఫీసుల నన్నిటిని ప్రస్తుతం ఆపివేసి, సమితుల పునర్నిర్మాణం జరిగిన తరువాత buildings కట్టడంకు ఆర్డర్లు యిస్తే బాగా ఉంటుందని మనవి చేస్తున్నాను సిబ్బంది తగ్గించే విషయం చెప్పారు సమితులలో managers ను తీసివేయుటకు నిర్ణయం జరిగినట్లు చెప్పినారు. దీనికి మొదట నేను వ్యతిరేక అభిప్రాయం కలిగి ఉన్నాను. సమితి ఉన్నది అంటే దానికి ఎంతో correspondence ఉంటుంది. Manager అంటే ఆ correspondence అంతా జరుపుకొనే దానికి అవకాశం ఉన్నది. Managers ను తీసివేస్తే B. D O. ఎప్పుడూ ఆఫీసులో ఉండి correspondence చూచుకోవలయును. కాబట్టి B. D. O. కు కొంత outside work కు నష్టం అవుతుందనే ఉద్దేశ్యం ఉన్నది. కొంత ఆఫీసు work కూడ తగ్గించే ఏర్పాటు చేస్తున్నామని మంత్రిగారు తమ ఉపన్యాసంలో చెప్పారు. తగ్గిస్తే Extension Officers, clerks చేసుకోడానికి అవకాశం ఉంటుందని అభిప్రాయ పడుతున్నాను. Extension officersలో Co-operative Extension officer ఉన్నారు. Co-operative Extension officer కు Junior Inspector నో. Senior Inspector నో తోడు యిచ్చి permit శాఖకు సమితికి సంబంధమైన పనులన్నీ ఆయన చేసేటట్లుగా చేస్తాము అన్నారు. అది బాగానే ఉంటుంది. Department Officer మరొకరు ఉండడము అనవసరం. ఇప్పుడు ప్రతి తాలూకాలో land mortgage banks ఉన్నాయి. Land mortgage bank కు C. S. R. ఉండి పని చేయాలి. ఇప్పుడు రెండు, మూడు బ్యాంకులకు కలిసి ఒక C. S. R. ను యిస్తూ ఉన్నందున అన్ని బ్యాంకులలో పని చేయడం చాల కష్టంగా ఉన్నది. Land Mortgage Bank Sub-Registrar గ్రామాలకు వెళ్ళి పొలాలు చూచి valuation కట్టడం మొదలైన పనులన్ని చేయవలసి ఉన్నది. Co-operative Extension Officer ఒకరు ఉన్నారు. ఆయన C. S. R. కేడరే గనుక ఈ పనులన్నీ ఆయనకే అప్పజెప్పితే బాగా పనులు చులకనగా జరుగుతవి. ఈ మార్పు వలన సహకారం విషయంలో ఎక్కువ పనులు జరగడానికి అవకాశం ఉంటుంది. కనుక ఈ విషయంకూడ ఆలోచించవలసిందని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పనస రామన్న (అనప ర్తి) : అధ్యక్షా, పంచాయితీ వ్యవస్థవల్ల గ్రామసీమలలో కొంత అభివృద్ధి జరిగిన మాట నిజమే. ఇంకా ఎక్కువగా ప్రజలయొక్క సహకారం తీసుకోడానికి కృషి చేయవలసిన అవసరం ఉన్నది. అసలు ప్రభుత్వ విధానంలోనే కొంత పక్షపాత విధానం ఉన్నది. అది లేకుండా ఉండేటట్లయితే ప్రజలు యింకా ఎక్కువ ఉత్సాహంతో ముందుకు రావడానికి అవకాశం ఉన్నది. కాని అనేక కారణాలవల్ల ఈ పక్షపాత వ్యవహారం కొనసాగుతూనే ఉన్నది. మంత్రిగారు జాగ్రత్తగా ఆలోచించి దానిని పరిదిద్దడానికి ప్రయత్నిస్తారని నేను ఆశిస్తున్నాను. క్రిందటిపారికూడా

యీ విషయాన్ని నేను చెప్పాను. తమకు అనుకూలంగా లేవనుకునే వాటి విషయంలో కొంత పక్షపాత వైఖరి అవలంబించడం జరుగుతున్నదని ప్రభుత్వదృష్టికి తీసుకురావడం జరిగింది మరల కొన్ని విషయాలు యీ సమయంలోకూడ ప్రభుత్వదృష్టికి తీసుకు రావడానికి ప్రయత్నిస్తాను. తాపేశ్వరం అనే గ్రామానికి ఒక శివారు వుంది. ఆ గ్రామానికి రోడ్డు వేయడానికి గత మూడు సంవత్సరాలుగా ప్రయత్నం జరుగుతున్నది. గత సంవత్సరం పంచాయితీ సమితిలో దీని కొరకు కొంత డబ్బు ఎలాట్ చేయడంకూడా జరిగింది. కాని ఆ డబ్బును ఖర్చు చేయకుండా ఆపివేశారు. ఎందుకు యీ విధంగా జరిగింది? ఆ గ్రామంలో తమకు మెజారిటీ లేదని, ప్రెసిడెంటు తమకు అనుకూలంగా లేడని, ప్రజలు తాము ఎట్లాచెబితే అట్లా నడవరని యీవిధమైన పక్షపాతదృష్టితో వ్యవహరించడం మంచిదికాదు. ఈ దృక్పథంతోగాకుండా సక్రమంగా వ్యవహారాలు నడిపితే యింతకంటే ఎక్కువ అభివృద్ధి సాధించడానికి వీలుంటుందని మనవి చేస్తున్నాను. వికేంద్రీకరణ పేరుతో కేంద్రీకరణ జరుగుతున్నది. 'ప్రజలకు తాము తరువాత సమాధానము చెప్పుకోవలసి వుంటుంది' అనే పరిస్థితి ఏర్పడితే యీవిధమైన అవ్యవస్థ కొంత వరకు సర్దుబాటు కావడానికి అవకాశముంటుంది. దీనికి ప్రత్యక్ష ఎన్నికలు అవసరం.

ఉపాధ్యాయుల ట్రాన్స్‌ఫర్స్‌కు సంబంధించి కొంత చెప్పవలసివుంది. ఈనాడు ఉపాధ్యాయుల ట్రాన్స్‌ఫర్స్ చాలా దారుణంగా జరిగిపోతున్నాయి. సంవత్సరం మధ్యలో వందలాది టీచర్స్‌ను యీవిధంగా ట్రాన్స్‌ఫర్ చేసేస్తున్నారు. మా ప్రాంతంలోని కపిలేశ్వరంలో జరిగిన విషయాలు ప్రభుత్వదృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ మధ్య రాయవరం, తాపేశ్వరం మొదలైన చోట్లకూడా యీ విధంగానే చేశారు. అక్కడ భార్య భర్త టీచర్స్‌గా వుంటున్నారు. సమితి ప్రెసిడెంటుగారికి ఏమి ఆగ్రహం వచ్చిందో ఏమో భర్తను తుని తాలూకాలో వేసేశారు. కనీసం యిద్దరినీ వేరొకచోటికి ట్రాన్స్‌ఫర్ చేసినా బాగుండేది. ఈ విధంగా కక్ష సాధించుకొనడానికి చేస్తున్నారు. దీనిని గమనించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇక రాయవరం పంచాయితీసమితిలో సమావేశాలు ఎట్లా జరుగుతున్నాయో నాకు తెలియదు. నేను ఒక్క సమావేశానికి మాత్రం వెళ్ళడం జరిగింది. ఆ తరువాత నా ఆరోగ్యం బాగుండకపోవడంవలన, హాస్పిటల్‌లో వుండడంవలన వెళ్ళడం పడలేదు. జనరల్ బాడీ మీటింగు మధ్యాహ్నం రెండుగంటలకు అంటారు. అంతా 'yes' అనడమే గదా అని ఎక్కువమంది సమావేశానికి రాకపోవడం, వారిని తీసుకురావడానికి జీపు వేసుకుని బయలుదేరడం, చివరికి 4 గంటలకు కొంతమంది చేరడం జరుగుతుంది. ఇక ఏ విషయాలు 'వివరించడానికి వైము లేదు కాబట్టి మీరు pass చేయండి, రిపోర్టువ్రాసి నేను పంపుతాను' అంటారు B. D. O. గారు. ఈవిధంగా వ్యవహారం సాగుతున్నది. ఇవి సక్రమ పద్ధతిలో జరిగేట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వముపై వున్నదని మనవి చేస్తున్నాను.

మంచినీటి సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని మంత్రిగారు చెప్పారు. అందుకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఈ సందర్భంలో రాయవరం సమితి ఏరియాలోని వుప్పెనపాడు గూర్చి చెప్పవలసివుంది. అక్కడ గత నాలుగైదు సంవత్సరాల నుండి మంచినీటి పర్చాట్లకోరకు విశ్వప్రయత్నం చేస్తున్నాడు అక్కడ వుప్పునీరు తప్ప మంచినీరు పడడంలేదు. రెండు, మూడుమైళ్ళు వెళ్ళి మంచినీళ్ళు తెచ్చుకోవలసివస్తున్నది. అక్కడివారు కూడా యీ పర్చాట్లకు సంబంధించి కొంత contribution యిస్తామని చెబుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం కాస్త ఎక్కువ శ్రద్ధ తీసుకొనవలసి వున్నదని మనవి చేస్తున్నాను. దీనిలోకూడ కొంత పక్షపాతంగా వ్యవహారం నడుస్తున్నదేమోనని నాను అనిపిస్తున్నది. ఈ పంచాయితీ అభివృద్ధికికూడ ప్రయత్నించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. గత సమావేశంలో నేను ఆలమూరు పంచాయితీగూర్చి తెలియచేశాను, అక్కడ పంచాయితీ ప్రెసిడెంటు యింటిపన్ను కట్టకపోతే పంచాయితీ కమిషనర్ ఆయనకు తొలగిస్తూ ఆర్డర్సు పంపించడం జరిగింది. కాని, నేటికి ఆయనే అక్కడ ప్రెసిడెంటుగా వున్నాడు. ఇది ఏ విధంగా జరిగిందో అర్థం కావడంలేదు. పైగా 'నేను శాలూకా కాంగ్రెసు ప్రెసిడెంటుని, నాపై పిటిషన్స్ పెడతారా' అని ప్రజలపైపడడం జరుగుతున్నది. ఎంక్వయిరీ జరిపే అతను పన్ను కట్టలేదని తెలిసే దానిపై పంచాయితీ కమీషనర్ చర్య తీసుకుంటే ప్రభుత్వ పక్షపాతంగా వ్యవహరిస్తూ తమవారిని కాపాడుకోవాలని యీవిధంగా వ్యవహరించడం ఏవిధంగాను న్యాయంకాదు దీనినిగూర్చి ఆలోచించవలసినదిగా కోరుతున్నాను. ఇంతేకాదు. ఆ ప్రెసిడెంటుగారి ఒక చుట్టానికి ఆ గ్రామంలో ఒక సినిమాహాలువుంది. దానికికూడా పన్ను కట్టడంలేదు. పెటిషన్ వేసినప్పుడు, కమిషనర్ గతంలో ఆయన రెండువేలరూపాయలు దానికి పన్నుగా కట్టాలని లేకపోతే ఆ ప్రెసిడెంటుగారైనా దానిని కట్టవలయునని నోటీసు యివ్వడం జరిగింది. దానినిగూర్చికూడా ఆలోచించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రగడవరంనుండి నరసింహాపురం వరకు రోడ్డు వేయడానికి అక్కడి పంచాయితీ 1/8th contribution యిస్తామని 1/4th grant సమితిని యివ్వమని కోరడం జరిగింది. అంతేగాక పంచాయితీయే శ్రమదానంద్వారా రెండుమైళ్ళు మట్టిరోడ్డు వేయడం జరిగింది. తరువాత ఆ కంట్రాక్టు ఒకవ్యక్తికి యివ్వడం జరిగింది. ఆతను, వీరు శ్రమదానంద్వారా వేసుకున్నరోడ్డుకు కొలతలుతీసుకొని డబ్బు డ్రా చేసుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. అప్పుడే కొంత డ్రా చేసినాడనికూడ తెలుసోంది, ఆపంచాయితీ ప్రెసిడెంటుగారు ముఖ్యమంత్రి గారికి, ఇతర మంత్రులకు పిటిషనులు పంపడం జరిగింది. ఇటువంటి విషయాలలో గట్టి చర్య తీసుకోవలసి వుంటుంది. పంచాయితీ ప్రెసిడెంటు తాను శ్రమద్వారా, విరాళాలద్వారా ఆ పని చేయించుకుంటానని చెప్పినప్పుడు ఒక వ్యక్తికి కంట్రాక్టుకివ్వవలసిన పరిస్థితి ఎందుకు వచ్చింది? దీనిని ప్రధానంగా ఆలోచించాలి.

ప్రజలు కష్టపడి మట్టిరోడ్డు వేసుకుంటే ఆ కంట్రాక్టరు వేసినట్లుగా—డబ్బేమీ ఖర్చు పెట్టకపోయినా, ప్రభుత్వమిచ్చే డబ్బు తీసుకోవడం ఏమి న్యాయం?

శ్రీ జె. నరసింగరావు (సిరిసిల్ల): అధ్యక్షా, ప్లానింగుమంత్రిగారు తమ ప్రసంగంలో తాము తేదలచుకున్న ఛేంజెస్ గురించి ఒక ఫరం కన్విక్షన్‌లో మాట్లాడినట్లున్నాయనే భావం ప్రకటితమైంది. వాటి యింప్లిమెంటేషనులోకూడ అదే స్పిరిట్ వుంటుందని వాకు విశ్వాసం వుంది. పంచాయితీ రాజ్యంపై విశ్వాసం లేనివారికికూడ విశ్వాసం కల్గించేటట్లు వారి ప్రసంగం వుందని నేను మనవి చేస్తున్నాను. చాల రోజుల నుంచి పంచాయితీ రాజ్యం రావాలి, దానివల్లనే దేశం బాగుపడుతుంది అని ఉద్దేశించాము. పంచాయితీ రాజ్యం పటిష్టం కావాలంటే మొదట పంచాయితీలే పటిష్టం కావాలి. పంచాయితీల ఆదాయాలు పెరగాలి. సోర్సు టాక్సులు వసూలు చేయడం అవుతుంది. ఇప్పుడున్న సిబ్బంది సరైన పద్ధతిలో వసూలు చేయలేకపోతున్నారు. బకాయిలు వుంటున్నాయి, కార్యభారం వుంటోంది, పనులు సాగటంలేదు. కాబట్టి అందుకు ఉద్యోగులను నియమించేటప్పుడు ప్రభుత్వం సరిగా ఆలోచన చేయాలి. ప్రభుత్వ సిబ్బందిని కొంత తగ్గించాలని వారు చెప్పారు. తగ్గించడం మంచిదనే నేనుకూడ భావిస్తున్నాను. ఇండస్ట్రీస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్సును తగ్గించి రెండు బ్లాకులకు కలిపి ఒకరినీ వుంచుతామంటున్నారు. అదిమాత్రం మంచిదికాదని నా అభిప్రాయం. రెండు బ్లాకులకు ఒక ఆఫీసరును పెట్టితే ఏ బ్లాకులోనుకూడ సరైన విధానాలతో పనిచేయలేరనే అనుమానం వుంది. కో—ఆపరేటివ్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరులకు కొంత ట్రెయినింగిచ్చి ఇండస్ట్రీస్‌కు సంబంధించిన కార్యక్రమంకూడ వారికి అప్పగించి, బ్లాకు ఒక్కరిని వుంచితే మంచిదని నా అభిప్రాయం. ఎన్ని స్కీములు వచ్చినా, వ్యవసాయానికి, అధికోత్పత్తికి ప్రాముఖ్యత నిస్తామని చెప్పారు, అది చాల మంచి విషయం. కిందిస్థాయి ఉద్యోగులకు—వి. ఎల్. డబ్ల్యు లకు ట్రైనింగు సరైన పద్ధతులలో యివ్వడం జరుగలేదా అనే అనుమానం వస్తోంది. రైతులడిగినదానికి వారేమీ సమాధానం చెప్పలేని పరిస్థితులు వున్నాయి. నా పొలానికి ఫలానా రోగం వచ్చింది, ఏమి చేయాలి అని అడిగితే వారు చెప్పలేకుండా వున్నారు. వారికి హెచ్చుస్థాయిలో శిక్షణ యివ్వాలని మనవి చేస్తున్నాను. జిల్లాపరిషత్తులలో వారికి పనిలేదు. జిల్లాపరిషత్తులపైన యింత డబ్బు ఖర్చు చేసి, అవి వుండాలని వాంఛించినప్పుడు రూరల్ ఎలక్ట్రిఫికేషను, చిన్న పరిశ్రమలకు సంబంధించిన కార్యక్రమం వంటివి వారికి అప్పచెప్పాలి, లేకపోతే వాటిని అసలు తీసేయడమే మంచిదని మనవి చేస్తున్నాను. వెంగళరావుగారు ప్రభుత్వం—వున్నప్పుడే ఎక్కువ ట్రాన్స్‌ఫర్సు అయ్యాయి, ఇప్పుడు చాల కమ్మి అయినాయని అన్నారు. అయితే, కావచ్చు. కాని అసందర్భముగా ఇప్పుడు మార్చినెలలో కూడ ట్రాన్స్‌ఫరులు జరుగుతున్నాయి. మార్చి, ఏప్రిలు నెలల్లో పరీక్షలు వుంటాయి. ఇటువంటప్పుడు బదిలీలు జరిగితే విద్యార్థులకు, ఉపాధ్యాయులకుకూడ కష్టం అవుతుంది: సబ్సిడీ బావులకు ఎక్కువ

కేటాయించాలని చెప్పారు. అది మంచిదే. కాని, జాయింటు పట్టాల సమస్య రెవిన్యూ శాఖతోకూడ సంప్రదించి తొందరగా తేలిస్తే సరైన పద్ధతిలో యీ రెండువేలు అందడానికి అవకాశం వుంటుంది. జాయింటు పట్టాలో వున్న యిద్దరిలో ఒకరు ఒప్పుకోకపోతే సబ్సిడీ మంజూరుకాదు. ఈ జాయింటు పట్టాల పద్ధతి తొందరగా తీసేయడానికి మంత్రిగారు ప్రయత్నించాలని కోరుతున్నాను. పంచాయితి రాజ్య సంస్థలకు సెస్సుల సర్దుబాటు గురించి ఒక సూచన చేశారు. అందులో మార్పులు తెస్తామన్నారు. తాలూకా స్థాయిలోనే తహశీల్దారుకు మంజూరు చేసే అధికారం యివ్వడం మంచిది. పంచాయితి అధ్యక్షులకు, బి. డి. ఒ లకు సరైన అపోర్చ్ లేదు. హాఫ్—హార్టెడ్ అపోర్చ్ వుంటోంది. బి. డి. ఒలు రెవిన్యూ డిపార్టుమెంటునుంచి వస్తారు. వారు జనరల్ డిలేస్‌కు అలవాటు పడివుంటారు. పంచాయితీ రాజ్యంలోవుండే స్పిరిట్ వారికి రావాలంటే సరైన పద్ధతులలో ట్రయినింగ్ వుండాలి. లేకపోతే తప్పుడు విధంగా వుంటుందని నా అభిప్రాయం .పంచాయితి రాజ్యంలో డిలేలు వున్నట్లయితె పంచాయితి రాజ్యంపై ప్రజలకు వుండే విశ్వాసం పోతుందని మనవిచేస్తూ, యీ అవకాశమిచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ) : అధ్యక్షా, మంత్రిగారు తెచ్చిన డిమాండు బలపర్చలేక పోయినప్పటికీ, మంత్రిగారు ప్రసంగం ఉత్తేజకరంగా, విప్లవాత్మకరంగా వున్నందుకు వారికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను. పంచాయతి రాజ్యం వర్ధిల్లాలంటే ఉద్యోగులు, ఉద్యోగేతరులు—యిద్దరూ సమానమనే దృష్టి ప్రప్రథమంగా వారిందరిలోకూడ రావాలి. దేశ భవిష్యదభివృద్ధి కృషిలో మనమంతా భాగస్వాములమనే విషయం మొదట గుర్తించాలి, పంచాయతీ స్టాఫ్ కంట్రోలు—ఎక్స్‌టెన్షన్ ఆఫీసరులు చాలమంది పెత్తందారులుగా వున్నారు. వీరు ఎవరిక్రింద కాపురం చేయాలో తెలియకుండా వుంది, ఒకవైపు ఆర్. డి. ఒ, పంచాయతిసమితి ప్రసిడెంటు, జిల్లాలలో టెక్నికల్ హెడ్—అంతా పెత్తనం చేస్తున్నారు. ఒకరు క్యాజువల్ లీవు, ఒకరు మరోలీవు, మరొకరు ప్రమోషను—గకరకాల పద్ధతులుగా వుంటున్నాయి. డిస్ట్రిక్ట్ హెడ్స్ టెక్నికల్ అడ్వయిజర్స్ మాదిరిగానే వుండాలి గాని స్టాఫ్ పైన వారికి కంట్రోలు వుండకూడదు. స్టాఫ్ పైన పంచాయతి సమితికే కంట్రోలు వుండేటట్లు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. బ్లాకులలో అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్సు వుంటున్నారు. వారు సమితికి సంబంధం లేకుండా డిస్ట్రిక్ట్ అగ్రికల్చరల్ ఆఫీసర్స్‌క్రింద డైరెక్టు కంట్రోలులోవుంటూ పని చేస్తున్నారు. అది కంప్లీటుగా పంచాయతి సమితులక్రిందకు తేవాలి. పూర్తిగా తీసేయాలి అంతేగాని ఇప్పుడున్నట్లుండే క్రమంగా జరగ్గదు. రైతులకు మంచి విత్తనాలు యిస్తే సరిపోతుంది. ఇది సరిగా జరగడంలేదు. కాబట్టి యీ పరిపాలన వార్మల్ డిపార్టుమెంటు క్రిందలేకుండా పంచాయతి సమితుల కంట్రోలులో వుండాలి. వెల్ ఫేరు డిపార్టుమెంటు వుంది.

ఆఖరి సమయంలో ఫండ్సు వస్తాయి, ఇష్టానుసారం జరిగిపోతాయి. ఎలిమెంటరీస్కూల్సు ఫండ్సు—పంచాయతీ సమితులకు అలాట్ మెంటుచేసి అందుబాటులో వుండేటట్లు చేస్తే బాగుంటుంది. లేకపోతే అవకతవకలు జరుగుతాయని మనవి చేస్తున్నాను.

జనరల్ ఫండ్సు పంచాయతీ సమితులకు each per head ఎదో వస్తోంది. ఈ సమితులకు జనరల్ ఫండ్సుఇచ్చేటపుడు defunct district boards నుంచి వచ్చిన మెటర్నటీ సెంటర్లు, హాస్పిటల్సు ఎన్ని ఉన్నాయి, పంచాయతీ సమితి well-developed అవునా కాదా, drought area అవునా, ఇటువంటివన్నీ ఆలోచించి allocate చేస్తే పంచాయతీసమితి కార్యక్రమాలు సరిగా జరుపుకోడానికి వీలుంటుంది కాని తలకు ఇంత వస్తుందని అన్నింటికి జనరల్ ఫండ్సునుంచే వాడాలంటే దానికి బొత్తిగా చాలదు. ఆసుపత్రులలో మందులు లేకుండావుండే పరిస్థితి వస్తుంది. కాబట్టి జనరల్ ఫండ్సు ఇవ్వడం ఈరకంగా ఆలోచించాలని కోరుతున్నాను. గత సంవత్సరం బడ్జెటు సందర్భంలో కూడా చెప్పాను. కర్నూలుజిల్లాకు రైల్వేసెస్సు అని వస్తుంది. పంచాయతీలకు దానివల్ల బ్రహ్మాండమైన సహాయం కలుగుతోంది. అనంతపురంజిల్లాకు రైల్వేసెస్సు లేకుండాపోయింది. ఏవిధంగా అన్ని జిల్లాలకు వస్తుందో తెలియదు. అది వస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుంది. గ్రామపంచాయతీలకు ప్రక్క stone quaries వుంటుంటాయి. రెడ్డియో కరణమో వ్రాసుకుంటుంటారు. ఎక్కువ భాగం తింటూంటారు. కొన్నిబండ్లు తోలినట్లు లెక్క వ్రాసుకుంటూంటారు. ఇటువంటివి పంచాయితీకి అప్పగిస్తే పంచాయతీకి మంచి ఆదాయం వస్తుంది. ఫండ్సు allotment జూన్, జూలై నెలల్లోనే వస్తే సక్రమంగా పనిజరిగే అవకాశం ఉంటుంది కాని ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఇచ్చి మార్చి నెలలోపల ఖర్చు చేయాలి, లేకపోతే lapse అవుతుంది అంటే చాలా waste. misappropriation జరిగే అవకాశం ఉంటుంది. అందుచేత జూన్, జూలైలలో ఇచ్చే అవకాశం చూడాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : కర్నూలు రైల్వేసెస్సు గురించి—సుమారు నలభై సంవత్సరాలక్రితం రైల్వేలైన్ వేయాలనే ఉద్దేశంతో కొన్నిలక్షలు వసూలు చేశారు. అక్కడ రైల్వేలైను వేసే ప్రవక్తి లేదు కనుక ఆద్రవ్యం—ఏ 30, 40 లక్షలో ఉండవచ్చు. దానిపై వడ్డీ ఈవిధంగా సమితి జిల్లా పరిషత్తు కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నారు. ఇటీవల రైల్వేసెస్సు ఏమీ వసూలు చేయలేదు, నాకు తెలిసినతరువాత, It is an accumulated fund forty years before.

శ్రీ పి. వెంకటరెడ్డి (ఉదయగిరి) : అధ్యక్షా, మీన ప్రచారశాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును నేను బలపరుస్తూ నేను తమద్వారా కొన్ని విష

యాలు మనవి చేయదలచుకున్నాను. ప్రజలలో నూతన చైతన్యం కలిగించడానికి పంచాయతీ రాజ్య వ్యవస్థను ప్రభుత్వం ప్రవేశపెట్టి నాలుగు సంవత్సరాలైనది. చాలా మంది సభ్యులు ఈవ్యవస్థ పనికిరాదని, చాలా అనర్థకాలున్నాయని జీపులి డెవలప్ మెంటుతప్ప ఏమీ జరగడంలేదని విమర్శ చేస్తున్నారు. అయితే ఈ వ్యవస్థను రద్దు చేయాలని అనడం అన్యాయమని నేను భావిస్తున్నాను. సమితి ప్రసిడెంటుగా ఉన్న నా అనుభవంబట్టి, 1959 నవంబరునుంచి, చైతన్యం ఏమాత్రం లేకుండా నిర్జీవంగా ఉంటున్న గ్రామాలలో సమితులు వచ్చిన తరువాత నవచైతన్యం తొణికిసలాడుతోందని చెప్పక తప్పదు. నూటికి నూరుపాళ్లు లక్ష్యాలను సాధించడంకాని సాధించామని చెప్పడంకాని ఎవరివల్ల కాదు. అది అసాధ్యం కూడా. మంచితోపాటు కొంత చెడ్డ కూడా ఉంటూంది. మనకు తెలుసు—అమృతంకోసం దేవతలు సముద్రం చిలికినప్పుడు విషముకూడా పుట్టింది. చెడును క్రమంగా తగ్గించుకుని మంచిని పెంచుకుంటూ పోవాలి కాని ఈ వ్యవస్థే అసలు పనికిరాదని చెప్పడం అన్యాయమని మనవిచేస్తున్నాను, పైరు వేసినపుడు చిన్నచిన్న తెగుళ్లు తప్పకుండా వస్తాయి. వాటికి మందులు వాడి పోగొట్టుకోవాలి కాని పైరులను నాశనం చేసుకోలేము. అందుకు మంచి డాక్టరు గారు ప్రణాళికలమంత్రిగా వుండడం అదృష్టం Teachers transfers, mismanagement ఇవన్నీ సర్దుబాటు చేసుకోవాలికాని మొత్తమే తీసివేయాలనడం మంచిది కాదు. బ్లాకును తాలూకాబోర్డు చేయాలని, నియోజక వర్గంగా చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. దానిని తిరిగి consider చేయవలసిందిగా కోరుతున్నాను. మనం ఒకనిర్ణయం చేసినపుడు త్వరత్వరగా మార్పులు తెస్తుంటే ప్రజలలో ఆయోమయస్థితి ఏర్పడుతుంది. మానేజర్ పోస్టు తీసివేశామని అన్నారు. నిజానికి అది చాలా essential అని నేను భావిస్తున్నాను. బి. డి. వో గారు ఎప్పుడూ ఆఫీసులో పని చేస్తుండడు. అలా చూస్తుంటే executive line లో పనులు దెబ్బతింటాయి. పనులు చురుగ్గా జరగాలంటే ఆఫీసుపని చురుగ్గా జరగడానికి అక్కడ ఒక మేనేజరు ఉంటేనేతప్ప లేకపోతే ఆఫీసువస్కు కుంటుపడుతుంది. మానేజర్లు ఉంటేనే బాగుంటుందని నా అభిప్రాయం.

మిస్టర్ స్పీకర్ : మీరు సమితి ప్రసిడెంటుగా ఉంటున్నారా ?

శ్రీ పి. వెంకటరెడ్డి : అవును. మానేజరుల తీసివేసి డబ్బు పొదుపుచేసే బదులు Extension Officers ను తగ్గించవచ్చునని నా అభిప్రాయం, కో—ఆపరేషన్‌కు ఇండస్ట్రీస్‌కు తగ్గించి ఒకే Extension Officer, General అని ఉండవచ్చును. ఇద్దరు Extension Officers ను తగ్గించినా బాధలేదు కాని మానేజరుపోస్టు తీసివేయడంవల్ల నష్టం వస్తుందని చెబుతున్నాను. మైనర్ ఇరిగేషన్‌ను సమితులకు జిల్లా పరిషత్తులకు ఇచ్చారు. రెండు తాలూకాలకు ఒక ఒక మైనర్ ఇరి

గేషన్ ఓవర్‌సీర్ ఉంటున్నాడు సరియైన ఎస్టిమేట్లు తయారు చేయాలన్నా సమితికి కంట్రోలు ఉండాలన్నా అవకాశం లేకుండా పోతుంది. బ్లాకుకు ఒక M. I. Oversees స్టేజి I లో నైనా ఉంచితేనేతప్ప పనులు జరిగే అవకాశం లేదని మనవి చేస్తున్నాను. అన్ని సమితులు ఏర్పడిన తరువాత జిల్లా పరిషత్తులకు ఏమీ పనిఉండదని అందుచేత జిల్లా పరిషత్తులను ఎత్తివేస్తే మంచిదని అన్నారు. జిల్లా పరిషత్తులు లేకపోతే సమితులకు సక్రమమైన guidance ఉండదు. జిల్లా పరిషత్తులలో పెద్దలు ఉంటారు. వారి అమూల్యమైన సలహాలవల్ల ప్రయోజనం ఉంటుంది. జిల్లా పరిషత్తులను తీసివేయడం భావ్యంగా ఉండదని మనవి చేస్తున్నాను. వారు నెకండరీ ఎడ్యుకేషనునే కాకుండా చాలా కార్యక్రమాలు తీసుకుంటున్నారు. Spill over works చేపడుతున్నారు. పెద్దరోడ్లు, ఆర్థికంగా సమితికి మించిన పనులు జిల్లా పరిషత్తు చేయడానికి అవకాశం ఉంది. నా అభిప్రాయంలో ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కూడా సమితులనుండి తీసివేసి జిల్లా పరిషత్తులకు ఇస్తే టీచర్ల ట్రాన్స్‌ఫర్లు వగైరా లేకుండా సక్రమంగా పని చేస్తాయేమో అనిపిస్తుంది. సమితులకు కొన్ని అధికారాలు ఇస్తేనే తుణ్ణంగా పనులు జరిగే అవకాశం ఉంటుంది. కొన్నింటికి funds అనవసరమేమో అనిపిస్తుంది. ఎలక్ట్రిసిటీ, కమ్యూనికేషన్ సదుపాయాలు లేకుండా వుంటూంచే artificial insemination centres కు అనవసరమేమో అనిపిస్తుంది. అక్కడ breeding bulls కు అవకాశాలు లేవు. ఫండ్సు డైవర్ట్ చేయాలంచే సమితి తీర్మానంచేసి పంపుతుంచే ప్లాన్ ఆఖరుకు వస్తుంది; స్టేజి I లో implementation చేయడానికి వీలులేకుండా పోతుంది. సమితి ఇష్టపడితే జిల్లా పరిషత్తు funds divert చేసే పద్ధతివుంచే పనులు త్వరగా జరగడానికి అవకాశం ఉంటుంది. సి. డి. గ్రాంట్సు అన్ని బ్లాకులకు ఒకేవిధంగా వస్తున్నాయి. వాటిలో చాలా వెనుకబడిన ప్రాంతాలున్నాయి. వాటికి స్పెషల్ గ్రాంట్సు ఇస్తేతప్ప పనులు సక్రమంగా జరగడానికి అవకాశం ఉండదు.

ఇప్పుడు $\frac{1}{4}$ contribution కు పర్మిషను యివ్వాలంచే కలెక్టరుకు అవకాశం యిచ్చారు. కాని ప్రతి individual work కి పర్మిషను యివ్వాలంచే విలంబనమై పనులు జరుగకుండా పోవడానికి అవకాశం ఉంది. జనరలుగా ఏదయినా ప్రాంతం వెనుకబడి ఉంచే అక్కడ బ్లాకులో జనరలుగా పర్మిషనుయిచ్చే అవకాశం యిస్తే పనులు చురుకుగా జరుగుతాయి. ఇటీవల స్పెషల్‌గా backward గా ఉన్న మెడ్యూల్డు ఏర్యాలకు 5% contribution or drinking water wells యిచ్చారు. చాల సంతోషము. అదే విధముగా వెనుకబడిన ప్రాంతాలను డెల్టా ప్రాంతాలతో పోల్చుకుండా కంట్రిబ్యూషన్సువిషయంలో తగ్గించి స్పెషలుగ్రాంట్సుయిస్తే వెనుకబడిన ప్రాంతాలు బాగుపడతాయని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, రెండు డిమాండ్లు ఉన్నాయి. పంచాయతీ కాకుండా ఇంకో డిమాండు ఉంది. Boiler Inspector మొత్తం డ్రిల్‌లో ఉండలేదు. ఎందువల్ల చీల్చారు ? "గజం కి ఒక తాను" అనే సామెత మాదిరిగా ఒకొక్కళ్ళకి మంత్రికి యిచ్చారు. Miscellaneous లో పెద్ద మొత్తం ఉంది. వారికి యిచ్చిందిమాత్రం రు 1,50,000 లు కనబడుతుంది. దానిగురించి వారు ఏమీ చెప్పలేదు. Boiler Inspector సెపరేటుగావుంచే న్యాయంగాని administrative గా ఉన్నవారిని తీసుకొనిపోయి లేబరు కమీషనరుక్రింద ఉంచడం న్యాయంకాదు, మార్చాలని చెబుతున్నాను. పంచాయతీసమితుల వ్యవహారం చూస్తే ఒకటి జ్ఞాపకంవస్తుంది. మనం తుగ్లక్ పద్ధతిలోనైనా ఉన్నాం లేక చిన్నపిల్లల పద్ధతిలోనైనా ఉన్నాం. ఢిల్లీనుంచి దేవగిరికిపోయి మళ్ళీ ఢిల్లీకిపంపడం మాదిరిఅంటే అంత న్యాయంకాదేమోగా పసిపిల్లల మాదిరి ఉంది. ఒక రోజు ఒక డిపార్టుమెంటుని తీసుకొనివచ్చి కలపడం మరల తగ్గించడం మొదలు పెట్టారు. సోషల్ వెల్ఫేరు జిల్లా పరిషత్తులో కలిపారు. ప్లానింగు తీసుకువచ్చి జిల్లాపరిషత్తులో కలిపారు, జిల్లాబోర్డు తీసుకువచ్చి జిల్లాపరిషత్తులో కలిపారు. దానివల్ల Services ఏమయిపోయిందో ఎవరికీ తెలియడంలేదు. అయోమయస్థితిలో పడిపోతున్నారు. బ్రతుకుతారో లేదో మనుషులుగా వారి గురించి శ్రద్ధ తీసుకునేవారే లేరు. వారికి increment రావలసి ఉంటుంది. ఇచ్చేవాడు అగపడడంలేదు. అక్కడ సంతకం చేయించుకో ఇక్కడ సంతకం చేయించుకో అంటారు. ఈ లోగా Head of the Department మారిపోతున్నాడు. Village Level Worker ను తీసుకువచ్చాము. వారికి permanency లేదు, సర్వీసు రూల్సు లేవు. ఈ రోజు తీసిపారేశామంటే వెళ్ళిపోవాలి. సోషల్ వెల్ఫేరు వుమన్‌ను తీసుకువచ్చాము. ఆమె ఏమవుతుందో తెలియలేదు. ఇవన్నీ imagination లేకుండా పసిపిల్లవాని మాదిరిగా ఉన్నవి. పసిపిల్లవాడు చెట్టువేస్తాడు. పెరుగుతుందో లేదోనని పైకితీసి బాగానేవుందని మళ్ళీ పాతిపెడతాడు. అకు కత్తిరిస్తే బాగుంటుందని కత్తిరిస్తాడు. మొత్తం చెట్టు చచ్చి పోతుకుంటుంది. Imagination లేకుండా డెమోక్రసీ నడవదు. Decentralization లో అధికారం యివ్వలేదుగాని abuse చేయడానికి కావలసిన అధికారాలు ఉన్నాయి. ఉదాహరణకు జిల్లాపరిషత్తు ఎన్నిక జరపాలంటే పంచాయతీసమితి ప్రెసిడెంటుని తొలగించడం ఎట్లా అని ఒంగోలులో తొలగించారు. అవతల మెజారిటీ వచ్చేటట్లు చేశారు. పంచాయతీ వచ్చేటప్పటికి అతనిమీద show cause notice యిచ్చేసి తొలగిస్తాం అంటే గవర్నమెంటుదగ్గర show cause notice తీసుకొని immunity యిచ్చేశాము అన్నారు. మల్లిఖార్జునగుప్తగారు ఉపవాసం చేస్తున్నారని పత్రికలోకూడా వస్తోంది. అయన ఉపవాసం చేయడానికి రెండు కారణాలున్నాయి. ఒకటి ప్రొహిబిషన్‌కు సంబంధించి, రెండవది పంచాయతీకి సంబంధించినది. మండపల్లి పంచాయతీ ప్రెసిడెంటు అన్యాయంచేస్తున్నాడని ఉత్తరంవ్రాస్తే ఆఫీసియల్ను తొలగిం

చాలని వ్రాసినా అక్కడ ఎలక్షన్లు వచ్చాయికనుక stay order యిచ్చారు. అందువల్ల ఇది న్యాయంజరిగేటట్లు లేదని 35 రోజులు ఉపవాసం చేశారు. ఇచ్ఛాపుర ఆసుపత్రికి తీసుకుపోయారు. డీసెంట్రలైజేషన్ యితర రాష్ట్రాలలో జరుగుతున్నది. ఒకసారి మమ్ములనుకూడా ఆ ప్రదర్శనం చూడనిస్తే అర్థమవుతుంది. బొంబాయిలో బాగాఉందని ఒకసారి అంటారు. వారిదగ్గర ఏమీలేదని మరొకసారి అంటారు. రాజస్థాన్‌లో ఆమోఘముగా ఉందని ఒకసారి అంటారు. మరల తీరాచూస్తే మనకంటే వెనుకబడిఉంది అంటారు. ఈ పరిస్థితిలో చాల కష్టంగాఉంది. ప్రకాశంపంతులుగారు పెట్టినటువంటి బ్లాకు డెవలప్‌మెంటు పద్ధతి పెడితే నయం. Constituency ప్రకారం మారుస్తాం అంటున్నారు. ఏ పద్ధతి లేకుండా constituency మార్చడానికి వీలులేదు. 300 constituencies ఉన్నాయి. లోక్‌సభకు 3 constituencies తగ్గిపోయాయి population మీద. 27 మెంబర్లు తగ్గిపోతున్నారు. వారు ఏమిచేస్తారో తెలియదు. Staff మాత్రం చాల ఎక్కువగా ఉంది. వారిని తీసుకొని పోయి బజార్లో వదిలేస్తే నిరుద్యోగసమస్య జాస్తి అవుతుంది. మనకు clear picture లేదు. Over-burdened staff ఉంది. సెంట్రల్ గవర్నమెంటు డబ్బు యిస్తుంది. వారిని ముట్టుకొనడానికి వీలులేదు. Reorganisation అవసరం. Over-staff ఉంది. Decentralization లేదు. Centralization ఉంది. గ్రూపు పాలిటిక్సు నడుస్తున్నవి. Reorganize చేసేటప్పుడు staff చచ్చిపోకుండా బ్రతకడానికి ఆలోచన చేయాలని కోరుతున్నాను.

Mr. Speaker : They are going to be absorbed in the other Departments.

శ్రీ కె. గురునాథరెడ్డి (చినకొండూరు) : అధ్యక్షా, పంచాయతీరాజ్ లక్ష్యం బాగానేఉన్నా సాధనాలుమాత్రం లక్ష్యాలను మేనేస్తున్నాయి. మీటింగులలో జరిగే పనులు అసంతృప్తిగానే ఉన్నాయి రోడ్లు C. D. funds నుంచి మొదలుపెట్టినప్పుడు ¼ contribution ఉన్నప్పుడు కొన్నిపనులు జరిగాయి. సగం కంట్రిబ్యూషను అనేవరకు మధ్యనే ఆగిపోయాయి. రోడ్లు ఖరాబయి వర్షాలువస్తే కొట్టుకొనిపోతున్నాయి. డబ్బు నష్టం అయిపోయింది. అందుచేత ¼ contributionకు మార్చితే చాల ఉపయోగం అవుతుంది. నిలిచిన పనులు జరిగి రోడ్లు పూర్తవుతాయి. భవనాలు మొదటిదశ బ్లాకు ¼ గా ఉన్నా రెండవదశలో సగం కంట్రిబ్యూషను అనే వరకు భవనాలు కట్టలేకపోతున్నారు. అందుకని వాటినికూడా ¼ చేయాలి. మొత్తం funds ను ఖర్చుచేసే అధికారం స్టాండింగు కమిటీలకు లేదు. కంట్రిబ్యూషను ¼ క్రింద మార్చుకొని స్టాండింగు కమిటీలకు ఖర్చుపెట్టే అధికారం యివ్వాలని కోరుతున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

తెలంగాణా funds క్రింద నిర్వహించబడుతున్న రోడ్లు పట్టాదారు అక్షేపణచేస్తే ఆగిపోతున్నాయి. ఉదాహరణకు మిరియాలగూడెంనుంచి సూర్యాపేటకోడ్డు ఆగిపోయింది. నార్కట్‌పల్లినుంచి అమరవోలు రోడ్డు ఆగిపోయింది. మనం ఇంత డబ్బు ఖర్చుపెట్టినతరువాత అవు చేయడంవల్ల లక్షల రూపాయలు నష్టపడుతున్నాం. అందువల్ల ప్రభుత్వంవారు పట్టాదారులకు నష్టపరిహారం యిచ్చి రోడ్లను పూర్తిచేయాలని కోరుతున్నాను. సమితులలో ఎన్నో కష్టాలు జరుగుతున్నాయి. చిన్నచిన్న పరిశ్రమలు సమితి అధ్వర్యాన జరుగవలసినవి సరియైన అజమాయిషీ లేక దుర్వినియోగం అవుతాయి. లోళ్ళపరిశ్రమ దెబ్బతింటూంది. కాబట్టి సరియైన చర్య తీసుకొని మంచిగా నడిచేటట్టు చూడాలి కోళ్ళ కేంద్రాలకు అయిదారువందల రూపాయలు సబ్సిడీ యిస్తున్నారు. ఎక్కడాకూడా కోళ్ళకేంద్రాలు నిర్వహించడంలేదని చెప్పవచ్చు. డబ్బంతా మేసి కూర్చున్నారు. కోళ్లు లేకుండాపోయాయి. సబ్సిడీగా యివ్వకుండా అప్పుగా యిచ్చి అయిదారు సంవత్సరాలు నడిచినతరువాత సబ్సిడిక్రింద మారిస్తే ఉపయోగపడతాయి. సమితులద్వారా సప్లయిచేసే విత్తనాలు నాట్లుఅయినతరువాత వస్తున్నందువల్ల ఉపయోగంలేకుండా పోతోంది, సకాలానికి మంచివిత్తనాల సౌకర్యం క్రిమిసంహారణకు సబ్సిడీ యివ్వాలి. నిండుధర యిచ్చి క్రిమిసంహారకమందులు తీసుకొనలేకుండా పోతున్నారు రైతులు. మందుల ఉపయోగం చేయనందువలన పంటలన్నీ నష్టంఅవుతున్నాయి, అందుచేత క్రిమిసంహారణ మందులు కొనడానికి సబ్సిడీగాయిచ్చి తోడ్పడాలి. అదేకాక మంచినీటిబావుల కార్యక్రమాలున్నాయి. జిల్లాబోర్డువారు అయిదారు సంవత్సరాలక్రితం తలపెట్టిన బావులు ప్రతిగ్రామంలోనూ ఇంచుమించు పూర్తికాకుండా నిలిచిపోయాయి.

ఎవరోకంట్రాక్టు తీసుకొనడము, అవి పూర్తికాకుండా వెళ్ళడం జరిగింది. సమితులు వాటిని పూర్తిచేయాలంటే అవి జిల్లా పరిషత్తులవి కాబట్టి మేము చేయము, జిల్లా పరిషత్తే పూర్తిచేస్తాయని చెపుతున్నారు. సమితులచేత పూర్తిచేయిస్తేనే బాగుంటుందని మనవిచేస్తున్నాను. రు. 2000/- లు అయినా మంజూరు చేస్తాము కాని దానిని పూర్తి చేయము అని అంటున్నారు కాబట్టి సమితులకు అప్పచెప్పి పనులు పూర్తి చేయించాలని మనవి చేస్తున్నాను. లంబాడీలకు కావలసిన చెక్కలను supply చేయాలని మనవి చేస్తున్నాను. ఇక subsidy wells బావులున్నవారికి బావులు ఇవ్వకూడదని చట్టంలో ఉన్నది. తండ్రి కొడుకులు వుండే అంతకుముందున్న బావులు కొనుకు పేర్లు పెట్టి ఇంకొకరి పేరుమీద బావులు తీసుకోవడము జరుగుతున్నది, చిన్న కారు రైతులకు ఉపయోగపడటము లేదు. బావిలేనివారికి బావి ఇవ్వవచ్చునని మాత్రమున్నదికాని, ఒక బావి వున్నప్పటికి ఇంకొకరి పేరుమీద subsidy తీసు

కొంటున్నారు. కాబట్టి చిన్న కారు రైతులకు అందేటట్లుగా చూడాలని కోరుతున్నాను. తక్కావీ రుణాలుకూడ వేలకొలది రూపాయలు సమితులచే పంపిణీ జరుగుతున్నప్పటికి ఎద్దు వున్నవారికి మరల తక్కావీ ఋణాలు ఇవ్వబడుతున్నవి. కనుక సక్రమమయిన చర్యలు తీసుకొని సక్రమముగా వినియోగించేటట్లు చూస్తారని కోరుతున్నాను.

* శ్రీ పి. వి. రమణ (కొండకర్ల) : అధ్యక్షా, 1952 లో సమూహాభివృద్ధి కార్యక్రమముగా ప్రారంభించి 1959 లో పంచాయితీ రాజ్ గా ఆవిర్భవించి సమూహాభివృద్ధి, స్థానికాభివృద్ధి కార్యక్రమాలు జరుపుకొంటున్నాము. అయితే పునకువున్న అనుభవముదృష్ట్యా వీటిని పునఃపరిశీలించుకోవలసిన అవసరము ఎంతయిఉా వుంది మంత్రిగారు మాట్లాడుతూ సమితుల విస్తీర్ణములో మార్పులు చేయాలని సూచించారు. ఈనాడు రెవెన్యూ అధికారానికి సంబంధించిన విస్తీర్ణానికి, పంచాయితీరాజ్ అధికారానికి సంబంధించిన విస్తీర్ణానికి ఏమాత్రము సంబంధము లేకుండా వుంది. ఒక పంచాయతీలో 2 రెవెన్యూ గ్రామాలు వుంటాయి. ఒక రెవెన్యూ గ్రామములో 2 పంచాయితీలు వుండే సమస్య వున్నది. ఒక block లో 2 రెవెన్యూ ఫిర్కాలు, ఒక రెవెన్యూ ఫిర్కాలో 2 blocks వున్న పరిస్థితులు వున్నవి. వీటిని పునర్వవస్థీకరించి మార్పులు చేసేటప్పుడు ఇప్పుడున్న పరిస్థితిని ఆలోచించవలసి వుంటుంది. 2 blocks merge చేసి ఒకటి చేస్తారా? ఏవిధముగా చేసినప్పటికి 289 blocks గా విభజించే అభిప్రాయాన్ని మంత్రిగారు సూచించారు. ఇప్పుడు blocks headquarters లో కట్టిన అనేక బిల్డింగ్సు, అనేకము వున్నవి. ఆ blocks ని రద్దుచేసినట్లయితే ఇవన్నీ ఏమి కావాలి? అలాంటి ఉద్దేశము ప్రభుత్వానికి వున్నట్లయితే ఇకముందు కట్టబోయే వాటిని ఆపి, సమగ్రమయిన పరిశీలనచేసి పూర్తి నిర్ణయము తీసుకొన్న తరువాత డబ్బు వెచ్చించడము మంచిదేమోకాని ఇప్పటికే బిల్డింగ్సు కొరకు కొన్ని వేల రూపాయలు ఖర్చు పెట్టారు. ఆ blocks ను రద్దు చేసినట్లయితే ఈ బిల్డింగ్సును ఏమి చేయాలనే సమస్య వస్తుంది. Economy drive చేసేటప్పుడు ఏయే ఉద్యోగులను తొలగించాలి, 2 blocks లో వున్న ఉద్యోగులను ఒక block లో వేయాలా ఏమిచేయాలనే సమస్యలు వచ్చినప్పుడు కొన్ని సూచనలు చేయడము జరిగినది. ఇనాఫా ఏరియా ప్రాతిపదికగా లేకుండా V. L. Ws. ని వేయడము జరిగినది. వారిని సరిచేసినట్లయితే 3 లక్షల రూపాయలు ఆదాయము చేయవచ్చునని వారి ఉద్దేశాన్ని వెలిబుచ్చారు. ఈనాడు class II పంచాయితీలలో Executive Officers వేరు. Group Assistants అక్కడక్కడ వున్నారు. ఇంకా పెంచి అయినా వారికి ఆ పని అప్పచెబితే integrated గా వుంటుందని నా మనవి. సమితుల, పంచాయితీల మధ్యవున్న సంబంధాలు పెంపొందడానికి అవకాశము వుంటుంది. ఆ విధముగా చేయాలని కోరుతున్నాను. వైతిక స్థాయిని పెంచాలని, దృక్పథములో మార్పులు తీసుకొనిరావాలని, వేవాతత్వము ప్రజలలో పెరగాలని, పాంథిక పరిస్థితులన్నిటి

మార్చాలనే ధృక్పథముతో పంచాయితీరాజ్ వ్యవస్థలోకి దిగాము. దీనిని ఎంతవరకు సాధించగలిగాము, ఎంతవరకు సాధించగలుగుతాము అనేది చూసుకోవాలి. కమిటీలలో వచ్చిన భాగాలను నింపేటప్పుడు గాని, no confidence motion తీసుకొని వచ్చినప్పుడు ఈ తీర్మానాన్ని నెగ్గించుకొనే విషయములోగాని, సమితి మెంబర్లను ఎత్తుకుపోయి దాచడము జరుగుతోంది. దీనివల్ల నైతిక స్థాయిని పెంచుకోలేక పోతున్నాము అనేది స్పష్టపడుతున్నది. బడ్జెటును pass చేయకుండా ఓడించి, తద్వారా సమితిని dissolve చేయించాలనే మనస్తత్వము కూడిన పరిస్థితులుకూడ మీరకు తెలుసు. నైతిక స్థాయి ఎంత అయితే పెరగాలని ఆశించామో ఆది పెరగ లేదని తెలుస్తున్నది. ఒక సమితి ఏరియాలో 44 వేల ఎకరాలుంటే 54 వేల ఎకరాలో compost pits అని చూపించారు. ఒక్కొక్క pit ఎకరానికి మించిపోయినది. 2 సంవత్సరాల తరువాత మొత్తము సమితి అంతా compost pit లో వుంటుందేమో? అది లెక్కలో కనిపిస్తుందేమో? ఎన్ని compost pits వున్నప్పటికి పెంట కుప్పలు గ్రామాల మధ్యలో యథాతథముగానే వుంటున్నవి ఇలా ఎందుకు వుంటున్నవో అర్థము కావడములేదు. గ్రామాలలో latrines కట్టినా రోడ్డు ప్రక్క గాని, కాలువల ప్రక్క, చెరువుప్రక్క, ఈ న్యూసెన్సు తగ్గలేదని అందరికి తెలుసు. ప్రతి పథాలకు పరులు జరగలేదని అనుమానము వున్నది. పనులు జరగలేకుండ, జరిగినప్పటికి డబ్బు ఇవ్వడములో అనేక జాప్యాలు చేస్తున్నారు. ఈ మనస్తత్వాలను మార్చితే బాగుంటుంది ఒక ఆసామికి 3,4 సార్లు subsidies లేకుండానే రు.3000/- అప్పు sanction చేసిన సంగతులున్నవి. ఎప్పుడో recovery చేద్దాము అని అలాంటి ఆస్తిని pass చేసిన సమితి ప్రెసిడెంటు చర్యలు వున్నవి. ఎరువుల పంపిణీని రాజకీయ ప్రయోజనాల కొరకు ఉపయోగిస్తున్నారని వ్యవసాయ మంత్రిగారి దృష్టికి తెస్తే అలాంటిది జరగకుండా చూస్తాము అని చెప్పారు. 200 బస్తాలు చెరుకు సాగు రైతులకు సమితి ప్రెసిడెంటు వారిచే ఇప్పుటకు మినహాయించబడినది అనే తీర్మానాలు చేసి discretionary కోటాలు వారు వుంచుకొని రాజకీయ ప్రయోజనాలకోసము ఉపయోగించుకొన్న పరిస్థితులున్నవి. వ్యవసాయ మంత్రిగారిచ్చిన హామీ నేటివరకు అమలు జరుగలేదు. ఈనాడు ప్రణాళిక మంత్రిగారు దీనిపై ఏమిచర్య తీసుకొంటారో అర్థము కావడము లేదు. ఈ House లో ఇచ్చిన హామీలే అమలు జరగలేదు. ఆచరణలో కన్పిస్తున్నది కాబట్టి అనుమాన పడవలసి వస్తున్నది. ఉద్యోగుల బదిలీల విషయములో లెక్కలు కనుక చూస్తే ఇదివరకటికంటె చాలతక్కువ వున్నవి అని వెంగళరావుగారు చెప్పారు. తక్కువ, ఎక్కువ అనే సమస్యకాదు General Elections అయిపోయిన తరువాత ఒక సమితిలోవున్న టీచర్సును నూటికి 80, 90 మందిని మూక ఉమ్మడిగా transfer చేశారు. మనము ఆశించిన పంచాయితీ రాజ్ ఎక్కడకు వెడుతున్నది ఆలోచించాలని కోరుతున్నాము. Sugar-cane

cess కి సంబంధించిన schemes చూపుకోవ్వవుకు sugar-cane కి గాని factory కి గాని ఏమి సంబంధము వుండదు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను సరిపెట్టుకోవానికి జరుగుతున్నని అనేకమున్నవి.

అంతేకాదు, ఈనాడు B.D.O. కాని, జిల్లాపరిషత్ అభ్యర్థులుకాని, సెక్రటరీ గాని. వీరియొక్క అభిమానం చూరకొంటేకాని ఎక్కడాలో కార్యక్రమం రాకుండా వుంది. దీనికి ఉదాహరణ చెప్పాలంటే విశాఖపట్టణం జిల్లాలో రామవరం అనే గ్రామంలో High Schoolలో ఒక teacher ఒక అప్పీలు పెట్టుకొంటే అది జిల్లా పరిషత్ అయిదవ కమిటీ ముందు పెట్టవలసి వున్నప్పటికీ ఇప్పటికి అయిదు సంవత్సరములు కావస్తున్నా అది ఈనాటి వరకూ ఆ అయిదవ కమిటీ ముందుకురాని పరిస్థితులు వున్నాయి. అభివృద్ధి కార్యక్రమాల గురించి అనేక లెక్కలు ఇస్తున్నారు. ఈ అంకెలు మాత్రం పెరుగుతున్నాయి. విశాఖపట్టణం జిల్లాలో నక్కపల్లి బ్లాకు వుండేది. అక్కడి బి.డి.ఓ ఒక రాజకీయ శాఖితులలో ఒకరు. ఒకసారి ఒక మంత్రిగారు వచ్చి ప్రణాళికకు సంబంధించిన వివరాలుచూస్తూ ప్రతిదాని ప్రక్కన ఒక సున్నాచుడితే వచ్చేనష్టం ఏమిటని ప్రతి item ప్రక్కన ఒక సున్నాచుట్టారు. దానితో సున్నవిలువ ఎంత పెరిగిందంటే ఆంధ్ర రాష్ట్రంలోని సమాజాభివృద్ధి కార్యక్రమం ఢిల్లీ రేడియోద్వారా ప్రపంచానికంతా తెలిసి అభినందనలు, పొగడ్తలు పొందింది. 50 కోళ్ళువుంటే ప్రక్కన సున్నా చుట్టేసరికి '500' కోళ్ళు అయ్యాయి 500 కోడిగ్రుడ్లు వుంటే ప్రక్కన సున్నా చుట్టేసరికి '5000' కోడిగ్రుడ్లు అయ్యాయి అలా ఒక్క సున్నా చుట్టేసరికి ఆంధ్ర రాష్ట్ర స్థాయి ఢిల్లీవరకూ వెళ్ళింది. అది పొగడ్తలు పొందటానికి పనికిరావచ్చు కాని ఆచరణలో ఏమి అభివృద్ధి కన్పించదు. అదే విధంగా శ్రమదానం చూస్తే దాదాపు 30 పర్సంటువరకు రాష్ట్రం సాధించగలదని తెలియచేశారు. అది కేవలం లెక్కల adjustment తప్ప దానిలో నిజంకాదు, కేవలం ఇచ్చిన టార్గెట్‌ను పూర్తిచేయటానికి మాత్రం లెక్కలలో adjust చేసి సరిపెడుతున్నారు. తప్పితే నిజంకాదు. ప్రజల దృక్పథంలో నిజంగా మార్పువచ్చి నిజంగా శ్రమదానం చేస్తే గ్రామాలలో అనేక పనులు వారే నిర్వహించే మనస్తత్వమే వుండేది. కాని అలా జరగలేదనేది స్పష్టం. రెండవ స్టేజి అయిన తరువాత కూడా ఏమీ జరగలేదనే అభిప్రాయం ప్రభుత్వానికి వచ్చిందంటే దానిలోవున్న యథార్థం ప్రభుత్వానికి తెలుస్తుంది. ఏది సాధించాలన్నా ముందు ప్రజలలో నైపాతత్వం అలవడాలి. కాని అది ముందుగా ఆఫీసర్స్‌లో రావాలి. B. D. O. transfer కాకుండా ఒక్కచోట వుంటేనే ప్రెసిడెంట్ యొక్క interestను కాపాడగలుగుతాడు. ఆయనే అక్కడనుంచి వెళ్ళితే చాలా విషయాలు పైకి వస్తాయి కనుక ఆయన్ని relieve చేయకుండా ఆపి పైరవీకారులు వచ్చి ఇన్‌ఫ్లుయన్స్ చేసి ఆయన్ని అక్కడే వుంచటానికి అనేక ప్రయత్నాలు జరుగుతూ వుంటాయి. ఆరోదువల్ల నిష్పాక్షపాతంగా పనిచేయాలన్నది సాధించలేక పోతున్నాము.

ప్రభుత్వ స్థాయిలో స్థిరమైన మనస్థత్వం, నేవాతత్వం నిష్పక్షపాతమైన వైఖరి లేకపోవటంచేతనే క్రింది స్థాయిపరకూ అదే పరిస్థితి సాగుతోందని అనేక సంఘటనలు రుజువు చేస్తున్నాయి. ఉదాహరణకు చెప్పాలంటే నిశాఖపట్టణం జిల్లాలో అచ్యుతాపురం పంచాయితీ సమితిలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని రాంబెల్లిలో పెట్టాలని సీలం సంజీవ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఆర్డర్ ఇచ్చారు. వారు పెళ్ళిన తరువాత సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా వచ్చి రాంబెల్లిలోగాక అచ్యుతాపురంలోనే పెట్టాలనే ఆర్డర్ ఇచ్చారు. వారి తరువాత మరల సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చి మరల అచ్యుతాపురంచేసిన ఆర్డర్‌ను కాన్సిల్‌చేసి తిరిగి రాంబెల్లిలోనే వుండాలని మూడో ఆర్డర్ చేశారు. ముఖ్యమంత్రి మారినప్పుడల్లా ఆర్డర్స్ మార్చవలసిన అవసరం ఎందుకు వచ్చింది? సాఫీగా నడిచేపద్ధతి ప్రభుత్వ స్థాయిలోనే లేనప్పుడు పంచాయితీ రాజ్యంలో మనం ఆశించిన ఫలితాలు ఎలా వస్తాయని అడుగుతున్నాను. పంచాయితీ విషయాలలో ఆర్. డి.ఓ చాలా అధికారాలు పంచాయితీ ప్రెసిడెంట్‌ను తీసివేసి అధికారంనుండి కూడా ఇచ్చారు. ఈ విషయంలో ప్రతిపక్షం, ప్రభుత్వపక్షం అనే తేడా ఏమీలేకుండా అందరు సభ్యులు ఆర్. డి. ఓకు ఇలాంటి అధికారాలు వుంచవద్దు, విత్‌డ్రా చేసుకోవలసిందని కోరటం జరిగింది. కాని దానిని అమలుజరిపే ధోరణి కన్పించటం లేదు. ఈనాడు మేజర్ పంచాయితీలలో, క్లాస్‌వన్ పంచాయితీలలో రివిజిన్ ఆఫీసర్స్‌నువేసి పన్నులను అధికంచేసే ప్రయత్నములు జరుగుతున్నాయి. ఈనాడు 14 వేళ్ళకు పైగా క్లాస్ టెండు పంచాయితీలు వున్నాయి. ఇదివరకు వున్నదానిని కాకుండా అక్కడ రివిజిన్ ఆఫీసర్‌తో పాటు పర్మెనెంట్ స్టాఫ్‌నుకూడా వేసి అయిదు సంవత్సరాలకు కార్యక్రమం వేసుకొని వారు గ్రామాలకు పోయి పన్ను విధించే అధికారం వుండే విధంగా దాని నిప్పును ప్రభుత్వం తీసుకోబోతున్నదని నాకు తెలుస్తున్నది. దీనివల్ల ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి కలగటానికి వీలుంది. ఇప్పటికే ప్రజలు నానా విధాల పన్నులతో బాధ పడుతున్నారు. ఇక ఈ రివిజిన్ ఆఫీసర్లు గ్రామానికి ప్రతి గుడిసెమీద పన్నులువేస్తే వారు ఏ మాత్రం భరించలేరు. రివిజిన్ ఆఫీసర్లు ప్రమోషన్ కోసమైనా ఈ కార్యక్రమాన్ని తప్పనిసరిగా చేపడతారు. దీనిపై పంచాయితీలు అప్పీలు చేసుకొనే అధికారం వుందికదా అని ప్రభుత్వం చెప్పవచ్చు. అందువల్ల వీరికి వ్యతిరేకంగా పంచాయితీచేసే తీర్మానాలను సెట్ ఎసైడ్‌చేసే అధికారం కలెక్టరుకు, ప్రభుత్వానికి వుంది. ఆ అధికారాలను పురస్కరించుకొని అది చేసిన తీర్మానాన్ని రద్దు చేయవచ్చు. అప్పుడు ఆ పన్ను అలాగే వుంచటానికి అవకాశం వుంది. ఇక, కొన్ని పంచాయితీలకు గ్రూప్ అసిస్టెంట్స్‌ను ఏర్పాటుచేసి స్థానికంగా వుండే పరిస్థితులను చూడటానికి, పన్నులు విధించటానికని అలా వారిని ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఇప్పటికి 11 మందిని ఏర్పాటు చేశారు. అలా రాష్ట్రం మొత్తంమీద ఆ స్కీమును తీసుకోవాలని అనుకొన్నారు కాని తరువాత అది సాధ్యం కాదనుకొని వదిలిపెట్టారు. కాని ఇంతవరకు

వున్న గ్రూప్ అసిస్టెంట్స్‌గా వున్నవారి సర్వీసెస్‌ను డిక్లేర్ చేయలేదు, ప్రొబేషన్‌ను డిక్లేర్ చేయలేదు, సర్వీస్ కండిషన్స్ ఏమీలేవు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు వుండే రూల్స్ వీరికి వర్తించవు. వారికి ప్రత్యేకమైన రూల్స్ తయారుచేయ లేదు. కనుక వారి సర్వీసెస్‌ను రెగ్యులేట్ చేయటానికి, ప్రొబేషన్ డిక్లేర్ చేయటానికి అవసరమైన చర్యలు తీసికోవాల్సిన అవసరం వుంది.

పంచాయితీలలో డి. అండ్ ఓ. బ్రేడ్స్‌కు లైసెన్స్‌లు ఇచ్చే పద్ధతిలో ప్లానింగ్ డిపార్టుమెంట్‌నుండి డి. అండ్ ఓ. రూల్స్ గెజిట్‌లో పబ్లిక్ చేయాలని ఆర్డర్స్ వస్తున్నాయి. కాని పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటు వచ్చేసరికి సూపర్ వైజరి స్టాఫ్ లేకపోతే అతిమాత్రాన లైసెన్స్ తీసేసే అధికారంలేదని అన్నారు. అలా పరస్పర విరుద్ధమైన ఆర్డర్స్ ఇవ్వటంవల్ల కోర్టులకు వెళ్ళినా అవి ఓడిపోయే పరిస్థితులు అనేకం వస్తున్నాయి. కాబట్టి ఆ రకంగా ఆర్డర్ పాస్ చేసేటప్పుడు పంచాయితీకి అవసరమైన అధికారాలు ఇచ్చి అన్ని విషయాలను సమన్వయంగా దృష్టిలో వుంచుకొని, అన్నీ స్థూలంగా పరిశీలించిన తరువాతనే ఆర్డర్స్ పాస్ చేయటం మంచిదని మనవిచేస్తూ ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

1-30 P. M. The House then adjourned till Half-past Eigh of the clock on Saturday the 9th March, 1963.